www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 71 ఆదివారం, జూలై 26, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి

తెలంగాణ | ఆంధ్రప్రదేశ్

9866330400




## పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం: బండి

**హైదరాబాద్,జులై 25 :** 'పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యమని చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఆయన స్పందించారు. తమకు పార్టీ కంటే.. దేశమే ప్రధానమన్నారు. ' ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే.. ప్రజల గొంతు వినడం, వారి మాటను గౌరవించడం, అవసరమైతే బాధ్యత తీసుకునే ధైర్యాన్ని

మిగతా2లో...

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

● అప్పడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి ● తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం ● కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం రేవంత్

**హైదరాబాద్,జులై 25 :** చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో వారు భాగస్వాములు కావాల్సి

మిగతా2లో...





## అధికారంలో ఉన్నవారి కంటే ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

- ధర్మేంద్ర రాజీనామాపై కెటిఆర్ పోస్ట్

**హైదరాబాద్,జులై 25 :** యావత్ దేశాన్ని కుదిపేసిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సీజీపీ కాంక్రోచ్ జనతా పార్టీతోపాటు విద్యార్థుల ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో వారి డిమాండ్ల మేరకు ధర్మేంద్ర ప్రధాన్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ మూడు డిమాండ్లు నెరవేరడంతో ఆందోళన విరమిస్తున్నట్టు సీజీపీ ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం

మిగతా2లో...

## ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత

- ధర్మేంద్రప్రధాన్ రాజీనామా ఆమోదం



2లో

## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

● గాంధీ నుంచే తాముశాంతిని నేర్చుకున్నాం ● ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై అభిజిత్ దీప్కే



2లో

# జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

- కేంద్రమంత్రులతో సిజెపి ప్రతినిధుల చర్చలు ఫలప్రదం
- విద్యార్థులపై దేశవ్యాప్త కేసుల ఎత్తివేతకు అంగీకారం
- భవిష్యత్‌లో ఎలాంటి కేసులతో విద్యార్థులను వేధించమని హామీ
- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్



**న్యూఢిల్లీ,జులై 25 :** జంతర్ మంతర్ ఆందోళన ముగిసింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సిజెపి చేపట్టిన ఆందోళన ముగించారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో తాజా సమావేశం అనంతరం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు తమ ఆందోళనను విరమిస్తున్నామని ప్రకటించారు. జంతర్‌మంతర్ నుంచి విద్యార్థులు, యువత తిరిగి వెళ్లాలని కోరారు. మంత్రి ధర్మేంద్ర మిగతా2లో...

# విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

● కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి ● మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం

● కేంద్రం తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



**హైదరాబాద్,జులై 25 :** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మిగతా2లో...

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

● రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి

● త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు

● రియల్ ఎస్టేట్‌తో పాటు పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జులై 25 :** రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశ పూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండు న్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని ,

మిగతా2లో...



## ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

●డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సహించండి ●మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల సూచన

**హైదరాబాద్,జులై 25 :** ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు.

మిగతా2లో...

## రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదు

● మిషన్ భగీరథ ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవాలి ● 15 రోజులకోమారు స్వయంగా సమీక్ష చేపడతా ● అధికారులను ఆదేశించిన మంత్రి



2లో

ఆదివారం, జూలై 26, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 2

# జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన్ రాజీనామాతో తమకు తొలి విజయం దక్కిందని అన్నారు. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను ఎత్తేసేందుకు కేంద్రం అంగీకరించిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధిత కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలన్న డిమాండ్‌కు కేంద్రం సానుకూలంగా స్పందించిందని అన్నారు. తాము ఆశించిన చర్యలను కేంద్రం త్వరిత గతిన తీసుకుంటుందన్న విశ్వాసంతో ఆందోళనను విరమిస్తున్నామని అన్నారు. వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం దిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు.

దిల్లీ, భాజపా పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్‌లో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం‘ అని జేపీ నడ్డా మీడియా ఎదుట హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు. సీజేపీ ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా వారితో సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. నీట్ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై కేసులు ఎత్తేస్తామని చెప్పారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నిబంధనలకు లోబడి పరిహారం ఇస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాద్షాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని కూడా ఉన్నారు. తాము పెట్టిన రెండు డిమాండ్స్ ఇంకా మిగిలే ఉన్నాయని దీప్కే అన్నారు. అవి సాధించేవరకూ ముందుకు సాగుతూనే ఉంటామని అన్నారు.

## చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా దిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మోహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరపున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)

40 శాతం వరకు ఎలాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శన మన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంత మంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందు కు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ధి చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలిసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక ట్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ÷-లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత , భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15-20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2-3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు. డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్ర మాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

## విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గద్దె దిగక తప్పదని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడానికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వరకూ వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో పేపర్ లీకులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత పోరాటానికి దక్కిన విజయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈ పరిణామంతో బీజేపీ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకుని పరీక్షల నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని కేంద్రాన్ని కోరారు.

# ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత

- ధర్మేంద్రప్రధాన్ రాజీనామా ఆమోదం

**న్యూఢిల్లీ,జూలై 25 :** ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం విద్యాశాఖ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం మరో మంత్రి ప్రహ్లాద్ జోషికి అప్పగించింది. ప్రస్తుతం కన్స్యూమర్ ఎఫైర్స్ శాఖ మంత్రిగా ఉన్న ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రధాని సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. కర్ణాటకలోని ధార్వాడ్ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రహ్లాద్ జోషి.. ఆహార, ప్రజాసరఫరా వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖ వ్యవహారాలను కూడా పర్యవేక్షిస్తున్నారు. భారత్ చొరవతో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

# ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

**న్యూఢిల్లీ,జూలై 25 :** నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రధాన్ రాజీనామాతో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ.. ‘శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. దీన్ని గాంధీజీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలించింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఈ విజయం విద్యార్థులందరిది. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని ఆనందం వ్యక్తం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. మా డిమాండ్లలో ఒకటి నెరవేరింది. మిగతా రెండూ నెరవేరే వరకు వేచి చూస్తాం. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు. ఈ సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దాం అని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.

## పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం: బండి

(మొదటి పేజీ తరువాయి)

కలిగి ఉండటం. భాజపా దాన్నే పాటిస్తుంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పార్టీ విలువలను ప్రతిబింబిస్తుంది. ఇన్నేళ్లపాటు దేశసేవలో భాగమైనందుకు ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు‘ అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

## అధికారంలో ఉన్నవారి కంటే ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

(మొదటి పేజీ తరువాయి)

సీజేపీ నేతలను చర్చలకు కూడా ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అధికారంలో ఉన్నవారి కంటే ప్రజల శక్తి ఎప్పుడూ గొప్పది. జెన్ జి ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్ర ప్రభుత్వం చేసిన దాష్టీకానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమానికి మహానగరంతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది యువతీ యువకులు దండుకట్టి తరలివచ్చారని తెలిసిందే. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై భావోద్వేగంతో ప్రసంగించారు. 'పరీక్ష పే చర్చ పెట్టిన మీరు పేపర్ లీకేజీలపై ఎందుకు పెట్టలేదు? ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది?' అని కేంద్రాన్ని నిలదీశారు. ఢిల్లీలో పిల్లలపై దాడులను చూస్తుంటే ఇద్దరు పిల్లల తండ్రినైన తన మనస్సు చలించిపోతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. మోదీ, రేవంత్ ప్రభుత్వాలపై తనదైన శైలిలో పంచులు విసిరారు. ఢిల్లీలో యువతపై మోదీ సర్కార్ సాగిస్తున్న దమనకాండను కండ్లకుకట్టారు. రేవంత్ దాగుడు మూతలను ఎత్తిచూపారు. ఢిల్లీ వీధుల్లో న్యాయం కోసం పోరాడుతున్న యువకులపై ఉగ్రవాదులు, దేశద్రోహులు, పాకిస్థాన్ నుంచి నిధులు వస్తున్నాయని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. నిజంగానే కేంద్రానికి బాధ్యత ఉంటే ఉద్యమిస్తున్న విద్యార్థుల వద్దకెళ్లి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సి ఉండేదన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదు

- మిషన్ భగీరథ ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- 15 రోజులకోమారు స్వయంగా సమీక్ష చేపడతా
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,జులై 25 :** దేశవ్యాప్తంగా ఎల్ నీనో పరిస్థితులు నెలకొన్నాయని, ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై కూడా ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాబోయే వేసవి పరిస్థితులు , నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని మిషన్ భగీరథ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించా రు. రాబోయే వంద రోజుల పాటు రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపడు తున్నామని, నీటి సరఫరాపై ప్రతి 15 రోజులకు ఒకసారి తాను స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. విధుల పట్ల అశ్రద్ధ లేదా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ కూడా ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. గ్రామాల్లో ఎక్కడైనా అత్యవసరంగా తాగునీటి సమస్య తలెత్తితే 16వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించి ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక నీటి వనరులను మరింత మెరుగుపరచాలని, నిరుపయోగంగా ఉన్న బోర్వెల్స్‌కు వెంటనే మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలున్న గ్రామాలను గుర్తించి, వారం రోజుల్లోగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. మండలాల వారీగా అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని, ఎక్కడా సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఏదైనా పైప్‌లైన్ లీకేజీలు లేదా రిపేర్ల కారణంగా ఒక రోజు నీటి సరఫరా నిలిచిపోతే, ఆ విషయాన్ని గ్రామస్తులకు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల ప్రజలు ముందస్తుగా నీటిని నిల్వ చేసుకుని సిద్ధంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఎల్ నీనో తీవ్రత దృష్ట్యా మిషన్ భగీరథ ఇంజనీర్లు , అసిస్టెంట్ ఇంజనీర్లు మరింత జవాబుదారీతనంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథతో ఇంకా అనుసంధానం కాని ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో ఏఈలు స్వయంగా పర్యటించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని సీతక్క ఆదేశించారు. ప్రతి మండలంలో ఏఈలు స్థానిక సర్పంచ్‌లతో సమావేశమై మంచినీటి సరఫరా తీరుపై సమీక్షించాలని చెప్పారు. గతంలో కూడా ఎల్ నీనో పరిస్థితులు ఉన్నప్పటికీ సమర్థవంతంగా పనిచేసి నీటి ఎద్దడి లేకుండా చూశామని, ఇప్పుడు కూడా అదే పట్టుదలతో పనిచేయాలని కోరారు. ‘జలసిరి‘ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ వర్షపు నీటిలోని ప్రతి బొట్టునూ ఒడిసిపడితే భవిష్యత్తులో ఇలాంటి తాగునీటి సమస్యలను శాశ్వతంగా అధిగమించవచ్చని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# “ఊరు ప్రజలకు మేలు చేసేలా చర్యలు తీసుకుంటా”

**●సర్పంచ్ సుగుణ స్వామి చేతుల మీదుగా నూతన గడ్డి మందు మిషన్ ప్రారంభం**





వెంకటాపూర్ (రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి జులై 25 ( పీపుల్స్ న్యూస్)
:గ్రామం లోని రోడ్లకు ఇరువైపుల పెరిగిన గడ్డి మరియు పిచ్చి మొక్కలను నివారించేందుకు గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి నూతన గడ్డి మందు పిచికారి మిషన్ ను ప్రారంభించారు. శనివారం గ్రామ ప్రధాన రహదారులు మరియు కాలనీల్లోని రోడ్లకు ఇరువైపుల పెరిగిన గడ్డిని తొలగించేందుకు సర్పంచ్ స్వయంగా మిషన్ ను ఓపెన్ చేసి గడ్డి మందు పిచికారి చేశారు. పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుగుణ స్వామి మాట్లాడుతూ వర్షాల కారణంగా రోడ్లకు ఇరువైపుల గడ్డి, పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగాయి. దీనివల్ల దోమలు, పాములు, క్రిమి కీటకాల బెడద పెరిగే అవకాశం ఉంది. అలాగే రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం కూడా ఉంది. వీటన్నింటిని నివారించేందుకు నూతన గడ్డి మందు మిషన్ ను తీసుకొచ్చాం. నేను ఇచ్చిన మాట ప్రకారం ఊరు ప్రజలకు మేలు చేసే విధంగా నిరంతరం చర్యలు చేబడతాను. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచడమే మా లక్ష్యం” అని తెలిపారు. గడ్డి మందు పిచికారి కారణంగా రోడ్లు విశాలంగా కనిపించడంతో పాటు, ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ అన్నబోయిన రాజు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కోటి సీనియర్ నాయకులు అల్లాడి రాజేశ్వరావు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మిల్కూరి యుగేందర్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గొల్లేనా వెంకటేష్ గాజుల శ్రీను రెడ్డి శ్రీధర్ ప్రవీణ్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్ ధర్నాపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

**● 27 మంది ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలకు బాధ్యులైన వారు -- ఇప్పుడు నీట్ పేపర్ లీక్‌పై పోరాటమా?**
**● బీఆర్ఎస్--బీజేపీ మధ్య ‘ఫెవికాల్ బంధం’ మరోసారి -- బట్టబయలైందని కాంగ్రెస్ ఆరోపణ**
**●గ్లోబరీనా వ్యవహారం, టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్‌లు, ప్రభుత్వ నియామకాలపై మదన్ మోహన్ విమర్శలు**



బాలానగర్ జులై 26 ( పీపుల్స్ న్యూస్)
భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నీట్ పరీక్ష పేపర్ లీక్ అంశంపై ధర్నా నిర్వహించడం రాజకీయ కపట నాటకమని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ తీవ్రంగా విమర్శించారు. 27 మంది ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలకు దారితీసిన ఘటనలో బాధ్యత వహించిన వారు ఇప్పుడు విద్యార్థుల పక్షాన పోరాడుతున్నట్లు నటించడం ప్రజలను మోసం చేయడమేనని ఆయన ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో విడుదల చేసిన ప్రకటనలో మదన్ మోహన్ మాట్లాడుతూ, 2019లో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇంటర్ పరీక్షల వాల్యుయేషన్ కాంట్రాక్ట్ గ్లోబరీనా సంస్థకు అప్పగించారని, ఆ సమయంలో సమాచార సాంకేతిక శాఖ మంత్రిగా కేటీఆర్ వ్యవహరించారని గుర్తుచేశారు. ఆ సంస్థ నిర్లక్ష్యం, అవకతవకల కారణంగా సుమారు 3.4 లక్షల మంది విద్యార్థుల మార్కులు తప్పుగా నమోదయ్యాయని, ఫలితంగా తీవ్ర మనోవేదనకు గురైన 27 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఆ విషాద ఘటన సమయంలో స్పందించని కేటీఆర్ ఇప్పుడు విద్యార్థుల సంక్షేమం పేరుతో ధర్నాలు చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని విమర్శించారు.

**బీఆర్ఎస్ -- బీజేపీ సంబంధాలపై ఆరోపణలు....**
పేరు మార్చుకున్న అదే గ్లోబరీనా సంస్థ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్‌సీఈఆర్‌టీలో కూడా కాంట్రాక్టులు పొందిందని, తెలంగాణలో ఆ సంస్థకు అవకాశం కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాగా, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కాంట్రాక్టులు ఇచ్చిందని ఆరోపించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థకు ఇరు ప్రభుత్వాలు అవకాశాలు కల్పించడం ద్వారా బీఆర్ఎస్--బీజేపీ మధ్య ఉన్న సంబంధాలు మరోసారి బహిర్గతమయ్యాయని వ్యాఖ్యానించారు.

**-- టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్‌లను గుర్తుచేసిన కాంగ్రెస్....**
భారాస పదేళ్ల పాలనలో టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1, గ్రూప్-2, ఎస్ఐ తదితర పరీక్షల ప్రశ్నాపత్రాలు వరుసగా లీక్ అయ్యాయని, ఆ వ్యవహారంలో నిందితులు భారాస నాయకుల బినామీలేనని ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జైలుకు వెళ్లిన ఘటనను ప్రస్తావిస్తూ, లక్షలాది మంది నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడిన వారు ఇప్పుడు పేపర్ లీక్‌లపై పోరాటం చేస్తున్నట్లు చెప్పడం ప్రజలు నమ్మరని అన్నారు.

**-- కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలు**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. గత 18 నెలలుగా ఒక్క ప్రశ్నాపత్రం కూడా లీక్ కాకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించామని, రెండు లక్షల ఉద్యోగాల నియామక ప్రక్రియను ఉద్యోగాల క్యాలెండర్ ద్వారా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

**-- కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు...**
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రెండు ప్రధాన డిమాండ్లను వినిపించింది. 27 మంది ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలకు సంబంధించి కేటీఆర్ బాధ్యత వహిస్తూ వారి కుటుంబాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. గ్లోబరీనా సంస్థకు తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కా ంట్రాక్టులు ఎలా ఇచ్చాయనే అంశంపై సమగ్ర విచారణ జరిపి, అందులో జరిగిన అవకతవకలు, కమీషన్ల వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకురావాలని కోరింది. చివరగా, విద్యార్థుల విషాదాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ప్రయత్నాలను తెలంగాణ యువత గట్టిగా తిప్పికొడుతుందని మదన్ మోహన్ పేర్కొన్నారు. అలాగే, “హంతకుడే పోలీసు వేషం వేసినట్లు కేటీఆర్ ధర్నా ఉంది” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# దిల్ కుష్ నగర్‌లో జోరుగా ఓటరు జాబితా సవరణ

**● 44 బూత్‌లలో 86 మంది బీఎల్‌ఏలతో ఇంటింటికీ విస్తృత ప్రచారం**
**● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మార్గదర్శకత్వంలో అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం**
**● బీఆర్ఎస్ పార్టీ బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాజా (ఉమర్)**



బాలానగర్ జులై 26 ( పీపుల్స్ న్యూస్)
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోంది. భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శ్రేణులు, బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు), స్థానిక నాయకులు సమన్వయంతో ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను పరిశీలిస్తూ కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, తొలగింపులు వంటి ప్రక్రియలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఓటు హక్కుకు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బీఎల్‌ఏలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 44 బూత్‌ల పరిధిలో సుమారు 86 మంది బీఎల్‌ఏలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దిల్‌సుఖ్‌నగర్, రాజీవ్ గాంధీనగర్, ఇంద్రానగర్, ఫిరోజ్‌గూడ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్నారు. అవసరమైన దరఖాస్తులను నింపించడం, తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయించడం వంటి సేవలను పగలు--రాత్రి తేడా లేకుండా అందిస్తున్నారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఖాజా (ఉమర్) మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్‌ఏలు ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేశారని, వారి సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే తరఫున, పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి బీఎల్ఏ తన సొంత కుటుంబ సభ్యుల పని అన్న బాధ్యతతో ప్రజలకు సేవలు అందిస్తు న్నారని, ప్రజల నుంచి కూడా విశేష స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో ఒక్క అర్హుడి పేరు కూడా మిగలకుండా ప్రతి ఇంటిని సందర్శించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అలాగే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రతి వారం పలుమార్లు బీఎల్‌ఏలు, పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ కార్యక్రమ పురోగతిని స్వయంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. అవసరమైన చోట తక్షణమే మార్గదర్శకాలు అందిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ శ్రేణులకు సూచిస్తున్నారని వెల్లడించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలస్తంభమని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ సహకరించాలని కోరారు.

# ఎస్బీఐ ‘ఆశ’ స్కాలర్‌షిప్-2026 దరఖాస్తులు ప్రారంభం.

**- విద్యా సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు.**



ఖమ్మం/నేలకొండపల్లి/ జూలై 25(పీపుల్స్ న్యూస్)
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ప్లాటినం జూబ్లీ ‘ఆశ’స్కాలర్షిప్-20265 అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యా సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు అదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ స్కాలర్షిప్ ద్వారా 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు రూ. 15,000, డిగ్రీ విద్యార్థులకు రూ. 75,000, పీజీ విద్యార్థులకు రూ. 1,50,000, ఐఐటీ విద్యార్థులకు రూ. 2,00,000, ఐఐఎం విద్యార్థులకు రూ. 5,00,000, వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కు రూ. 2,00,000, అలాగే విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఏడాదికి రూ. 15 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 75 శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించి, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షల నుంచి రూ. 6 లక్షల లోపు ఉన్న విద్యార్థులు భారతీయ ఈ స్కాలర్షిప్కు అర్హులని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ మార్కుల మెమో, ఆధార్ కార్డు, ఫీజు చెల్లించిన రసీదు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్బుక్ ప్రతితో కలిసి సెప్టెంబర్ 4లోపు ఞఞ.ంఎఱఙుంష్ఘు ంష్ట్రశీశ్రీఖితీ-ంష్ట్రఱజూ.శీతీస్ర వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని అన్ని వర్గాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యాకూబ్ పాషా కోరారు. మరిన్ని వివరాల కోసం 85208 60785 ను సంప్రదించవచ్చని లేదా పై వెబ్సైట్ ను సందర్శించాలని కోరారు.

# యస్.ఐ.ఆర్.ప్రక్రియ సజావుగా సాగుతుంది : చావా కిరణ్



ఖమ్మం/జులై25/(పీపుల్స్ న్యూస్)
కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టిన SIR కార్యక్రమం నేలకొండపల్లి మండలంలో మంగాపురం తండా గ్రామంలో అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు చావా కిరణ్ దీూా దగ్గరకు వెళ్లి ూ×= వివరాలు తెలుసుకొని వారిని అభినందనలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా చావా కిరణ్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ దీూా2 లు వారికీ సహకరించగలరని అన్నారు, మండల వ్యాప్తంగా 94 శాతం ూ×= కార్యక్రమం పూర్తి కావడం జరిగింది అని అన్నారు,, 18 సంవత్సరాలు నిండిన యువత ఓట్ హక్కు పొందాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, మండల నాయకులు , కేజావత్ మల్లికార్జున, జెల్లా సురేష్ రాయల మురళీకృష్ణ, కొదమగుండ్ల స్వామి దాసు, పుట్ట సత్యనారాయణ, సూరేపల్లి జ్ఞానరత్నం, అల్లూరి కృష్ణారావు, మరియు బిజెపి దీూా2 పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు దర్గా కరుణాకర్



బాలానగర్ జులై 26 ( పీపుల్స్ న్యూస్) ఆషాఢ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రకాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గా కరుణాకర్ ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్రమైన తొలి ఏకాదశిని ప్రతి ఒక్కరూ భక్తి, శ్రద్ధలతో ఆచరించి శ్రీ మహావిష్ణువు కటాక్షానికి పాత్రులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏకాదశి ఉపవాసం, విష్ణు నామస్మరణ, పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా మనిషిలో సద్గుణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వ్రతాన్ని ఆచరించే ప్రతి కుటుంబంపై శ్రీ మహావిష్ణువు అపారమైన కరుణాకటాక్షాలు ఉండాలని, ప్రతి ఇంటా ఆయురా రోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి రమేష్ తరఫున కూడా రాష్ట్ర ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పవిత్రమైన పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శ్రేయస్సు నింపాలని కోరారు. “ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశిని జరుపుకొని, శ్రీ మహావిష్ణువు ఆశీస్సులతో సుఖశాంతులు, ఐశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని దర్గా కరుణాకర్ పేర్కొన్నారు.

# నేడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యటన




**ఖమ్మం జిల్లా, జూలై 25 (పీపుల్స్ న్యూస్)** ఖమ్మం నియోజకవర్గంలో మాజీ మంత్రి, పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం పర్యటించనున్నారని తండ ఉప సర్పంచ్ నునావత్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పర్యటనలో భాగంగా రఘునాథపాలెం మండలంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. సర్ అవగాహనా కార్యక్రమానికి ఈర్లపూడి గ్రామానికి విచేయుచున్న ఖమ్మం జిల్లా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి ఆదివారం సాయంత్రం 4 గంటలకు స్వాగతం - పలుకదాము అని గ్రామస్తుల లకు, పార్టీ కార్యకర్తలకు తండ ఉప సర్పంచ్ నునావత్ రవి సూచించారు

## కేంద్రమంత్రి రాజీనామా ప్రజా పోరాట విజయం.. బిజెపి పతనానికి నాంది: రమేష్



**వనపర్తి, జూలై 25 (పీపుల్స్ న్యూస్) :** నీట్ పేపర్ లీకుకు బాధ్యుడైన బిజెపి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా సిజెపి యువత విద్యార్థుల, ప్రజల పోరాట విజయమని, బిజెపి పతనానికి నాందని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అభివర్ణించారు. శనివారం వనపర్తి సిపిఐ ఆఫీసులో కేంద్ర మంత్రి రాజీనామా నేపథ్యంలో ముఖ్య నేతల సమావేశంలో పరిస్థితిపై చర్చించి మాట్లాడారు. కాక్రోచ్ జనతా పార్టీ యువత విద్యార్థులు కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని, ఆత్మహత్య చేసుకున్న 23 మందికి ఒక్కొక్కరికి రూ. కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలన్న మూడు డిమాండ్లను కేంద్రం మెడలు వంచి సాధించటం ప్రజా పోరాటాలకు ఎంతటి వారైనా తలవంచక తప్పదని రుజువు చేసిందన్నారు. యువకులు విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు పాలకులు మనిగడ సాగించిన చరిత్ర దేశంలో లేదన్నారు. సీజెపి పోరాటానికి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా నేతలు స్వయంగా వెళ్లి మద్దతు తెలిపారని, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు మద్దతు తెలిపి పోరాటంలో పాల్గొని గాయపడ్డారన్నారు స్వాతంత్రోద్యమం, ప్రత్యేక తెలంగాణ తొలి మలిదశ ఉద్యమం, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తాజాగా సిజెపి పోరాటం దాన్ని గుర్తు చేసిందన్నారు. సీజెపి పై బిజెపి ఎంత దుష్ప్రచారం సాగించిన ప్రజా పోరాటం ముందు నిలబడలేదన్నారు. ఇదే స్ఫూర్తితో నరేంద్ర మోడీ గతంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ, ప్రతి రైతు ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామన్న హామీల అమలుకు కూడా ప్రజలు ఐక్యమై పోరాడాలన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి పోలీసులను ఉసిగొల్పి లాటి చార్జి చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నించారని బాధ్యుడైన ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ లేవైనా పాలకులు ఎవరైనా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తే గుణపాఠం తప్పదని గ్రహించాలన్నారు. బిజెపి పోరాట స్ఫూర్తితో దేశంలో రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలు విద్యార్థులు యువకులు ఉద్యమించాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, జయమ్మ, పృథ్వి నాదం, చిన్న కుర్మయ్య, గోపాలకృష్ణ, శేఖర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి సీఐ డి.స్వామి గౌడ్ కి శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, జూలై 25 (పీపుల్స్ న్యూస్) :**
కూకట్ పల్లి సీఐగా నూతనంగా బాధ్యతులు చేపట్టిన డి.స్వామి గౌడ్ ని ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కతో , భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా.బి ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఇన్స్పెక్టర్ స్వామి గౌడ్ ఈ సందర్భంగా కోరారు. కర్క నాగరాజు మాట్లాడుతూ కొత్త సి.ఐ అంకితభావంతో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను పరిరక్షించడం లో నిబద్ధతో కూకట్పల్లి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు జక్కుల అశోక్, ఐ సి డి కంటైనర్ యూనియన్ నాయకులు జగన్, కర్క మహేష్,రమేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అర్థిక సహాయంతో సొంతింటి కల సాకారం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి
- ప్రతి సోమవారం నిర్మాణ దశకు అనుగుణంగా బిల్లులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ
- ఈర్లపూడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం/ఈర్లపూడి/ జూలై25(పీపుల్స్ న్యూస్)**
ఈర్లపూడి గ్రామంలో లబ్దిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల కు ప్రభుత్వ అర్థిక సహాయాన్ని వినియోగించుకొని త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.శనివారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈర్లపూడి గ్రామంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను ఒక్కొక్కటిగా సందర్శించి, పనుల పురోగతిని ప్రత్యేకంగా పరిశీలించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, అవసరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈర్లపూడి గ్రామంలో మొదటి విడుతలో 160 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 98 ఇండ్లు పూర్తి అయిన్నాయని, 62 ఇండ్లు వివిధ దశలలో నిర్మాణాలు ఉన్నాయని, ఎక్కవ వరకు గోడల నిర్మాణం పూర్తయి, స్లాబ్ దశలో, నిర్మాణం ఉన్నాయని, లబ్ధిదారులకు నిర్మాణంలో ఏలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా పూర్తయిన దశల ప్రకారం ప్రతి సోమవారం బిల్లులను ప్రభుత్వం నేరుగా బ్యాంక్ ఖాతాకు జమచేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఇండ్లు పూర్తి అయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్దిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఇప్పటికే అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించామని కలెక్టర్ గుర్తుచేశారు. ప్రభుత్వం పేదల గృహ కలను సాకారం చేయడంలో అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని, లబ్ధిదారులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యతతో కూడిన శాశ్వత గృహాలను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఈఈ జగ్గారావు, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్, ఈర్లపూడి సర్పంచ్ గీతా దేవ్ సింగ్, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి పాఠశాలలో ఘనంగా విద్యార్థి మండలి పదవీ స్వీకారోత్సవం









**కూకట్ పల్లి: జూలై 25 (పీపుల్స్ న్యూస్)**
2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి పల్లవి పాఠశాలలో కొత్తగా ఎన్నికైన విద్యార్థి మండలి పదవీ స్వీకార కార్యక్రమం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. కార్యక్రమం లాంఛనప్రాయంగా దీప ప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం పాఠశాల ప్రార్థన, అతిథులకు స్వాగతం, విద్యార్థి మండలి సభ్యుల పరిచయం వంటి కార్యక్రమాలు జరిగాయి. కొత్తగా ఎన్నికైన విద్యార్థి నాయకులు క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యత, సేవా భావంతో తమ విధులను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేసి పదవీ ప్రమాణం స్వీకరించారు. అనంతరం వారికి అధికారిక బ్యాడ్జీలు, శాష్‌లను అందజేసి బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ శ్రీ డోలా మల్లేష్, డైరెక్టర్ శ్రీ రవిచంద్ర, ప్రిన్సిపాల్ శ్రీమతి రాధిక ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ డోలా మల్లేష్ మాట్లాడుతూ, నిజమైన నాయకత్వం అనేది హోదాలో కాకుండా బాధ్యత, సేవాభావంలో ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులు నిజాయితీ, వినయం, అంకితభావంతో ముందుండి పాఠశాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. డైరెక్టర్ శ్రీ రవిచంద్ర మాట్లాడుతూ, ఎన్నికైన విద్యార్థులు జట్టు స్ఫూర్తి, క్రమశిక్షణ, శ్రేష్ఠతను ప్రతి సందర్భంలో ప్రదర్శిస్తూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ శ్రీమతి రాధిక తన ప్రసంగంలో నాయకత్వం అంటే అధికారం కాదని, సేవ చేయడం, మంచి ఆదర్శాన్ని నెలకొల్పడం, పాఠశాల సమాజంలో సానుకూల మార్పుకు కారణం కావడమే నిజమైన నాయకత్వమని విద్యార్థులకు సూచించారు. ఆత్మవిశ్వాసం, కరుణ, జవాబుదారీతనంతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన విద్యార్థి మండలి సభ్యులు పాఠశాల విలువలను పరిరక్షిస్తూ, నిబద్ధత, నిజాయితీ, సేవా దృక్పథంతో ఈ విద్యా సంవత్సరం పొడవునా సమర్థవంతంగా నాయకత్వం వహిస్తారనే విశ్వాసాన్ని ఈ కార్యక్రమం కల్పించింది.

# పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

**- మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి**





**మల్కాజ్గిరి, జూలై 25 (పీపుల్స్ న్యూస్):**
పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి అన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి మహిళా భద్రత విభాగాలతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదుల సమర్థవంతమైన పరిష్కారం, బాధితులకు సరైన కౌన్సెలింగ్, కేసుల సకాలంలో అనుసరణ, శిక్షల శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించడం, డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించడం, ఎన్ఆర్ఐ కేసుల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సంబంధిత బృందాలను ఆదేశించారు.


# సింహపురి ఈ-బస్సు డిపో పవర్ రూమ్‌ను ప్రారంభించిన మంత్రి



**అమరావతి, జులై 25:** రవాణా రంగంలో ̔ హావీ వ-దీబం ̔ావఘ్ను' తో నూతన శకం మొదలైంది. (శనివారం) విశాఖలోని సింహ పురి ఈ-బస్సు డిపో పవర్ రూమ్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ̔హావీ వ-దీబం ̔ావఘ్ను' పథకం కింద ఏర్పాటవుతున్న సింహపురి ఈ-బస్సు డిపోను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విశాఖకు కేటాయించిన 100 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ఆధునిక పవర్ రూమ్ సిద్ధమైందని మంత్రి తెలిపారు. పవర్ రూమ్‌తో పాటు సబ్‌స్టేషన్, ఛార్జింగ్ స్టేషన్ తదితర మౌలిక సదుపాయాలు వేగంగా పూర్తికానున్నాయన్నారు.మరో రెండు నుంచి మూడు నెలల్లో ఈ-బస్లు అందుబాటులోకి వస్తాయని మంత్రి వెల్లడించారు. ఈ-బస్సుల రాక నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రానికి తొలి దశలో 750 ఈ-బస్సులు రాగా.. అందులో విశాఖకు 100 బస్సులు కేటాయించినట్లు చెప్పారు. ప్రస్తుత బస్సులతో పాటు ఈ-బస్సుల రాక నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కొత్త ఈ-బస్సులతో ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని వెల్లడించారు. పర్యావరణహిత, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఉన్నంత వరకు ఏపీఎస్‌ఆర్‌టీసీని ప్రైవేట్‌పరం చేయడం జరగదని... అపోహలకు తావులేదని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలి.

**అమరావతి, జులై 25:** రైతుల ప్రయోజనాలను రక్షించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. (శనివారం) గోదావరి, కృష్ణా డెల్టాల ఇరిగేషన్ సీఈలు, ఎస్‌ఈలతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సీలేరు జలాలను గోదావరి డెల్టా ఖరీఫ్ అవసరాల కోసం వినియోగిస్తున్నామని ఈ సందర్భంగా నిమ్మల తెలిపారు. పుష్కర కాలువ, ఏలేరు వ్యవస్థ ద్వారా వచ్చే నీటిని తాగునీటి అవసరాలకు, ఆరుతడి పంటలకే వినియోగించాలని సూచించారు.పుష్కర కాలువ, ఏలేరు వ్యవస్థ ద్వారా తూర్పుగోదావరి, కాకినాడ, విశాఖ జిల్లాల్లో సుమారు 55 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందించాల్సి ఉందని మంత్రి తెలిపారు. గోదావరి డెల్టా ఆయకట్టు రైతులు సాగు కొనసాగించేందుకు, అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. డెల్టాలో మెరక ప్రాంత రైతులు ఆరుతుడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించి ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



గోదావరి సెంట్రల్, ఈస్టర్న్, వెస్టర్న్ డెల్టాల ప్రాధాన కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఖరీఫ్ పంట పూర్తయ్యే వరకు ఓఅండ్‌ఎం పనులను కొనసాగిస్తూ.. రైతులు, సాగునీటి సంఘాల సహకారంతో ఆయకట్టుకు సాగునీటిని అందించాలన్నారు. పోలవరం కుడి ప్రధాన కాలువ ద్వారా వచ్చే నీటిని దుర్వినియోగం కాకుండా, కృష్ణా డెల్టాకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గోదావరి, కృష్ణా డెల్టాల్లోని 10 జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ మీటింగ్‌లు నిర్వహించి ప్రస్తుత పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో క్లిష్ట సమయంలో ఇరిగేషన్ శాఖలో పై స్థాయి నుంచి కింది స్థాయి అధికారుల వరకు అందరూ అందుబాటులో ఉండేలా సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

కృష్ణా డెల్టా పరిధిలో నాగార్జున సాగర్ రిజర్వాయర్‌కు నీళ్లు నిండకుండా, వరిసాగు చేస్తే భవిష్యత్తులో పంట మొత్తం నష్టపోతుందని నిమ్మల తెలిపారు. పట్టిసీమ నుంచి వచ్చే నీటిని కేవలం తాగు నీటి అవసరాలకు, ఆరుతడి పంటలకు మాత్రమే వినియోగించాలన్నారు. నాగార్జున సాగర్‌కు ఈ సీజన్‌లో నీళ్లు రాకపోతే 2027 జూన్ వరకు పులిచింతల, పట్టిసీమ నీళ్లను తాగు నీటికే భద్రపరచుకోవాలని అధికారులకు మంత్రి నిమ్మల రామానాయుడు సూచనలు చేశారు. టెలికాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

# జనసేన నుంచి వచ్చిన నేతకు టీడీపీ పదవి.

2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి కూటమిగా పోటీచేశాయి.. ఎన్నికల్లో జనసేన, బీజేపీలు పోటీచేసిన నియోజకవర్గాల్లో గతంలో టీడీపీకి ఇంఛార్జ్‌లు ఉండగా.. ఆ తర్వాత సైలెంట్ అయ్యారు. గత రెండేళ్లుగా కొన్ని నియోజ కవర్గాలకు ఇంఛార్జ్‌లు లేకుండా పోయా రు.. నడిపించే నాయకుడు లేకపో వడంతో పార్టీ కేడర్ కూడా గందరగోళంలో ఉన్నారు. ఇటీవల పలు నియోజకవర్గాల నేతలు చంద్రబాబును కలిసి ఇంఛార్జ్‌లను నియమించాలని కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టారు.. ఒక్కొక్కటిగా టీడీపీ ఇంఛార్జ్‌లను ప్రకటిస్తున్నారు. ఇటీవల తిరుపతి టీడీపీ ఇంఛార్జ్‌గా జేబీ శ్రీనివాస్‌ను నియమించగా.. తాజాగా మరో రెండు నియోజకవర్గాలకు టీడీపీ అధిష్టానం ఇంఛార్జ్‌లను ప్రకటించారు.అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్‌గా విక్కుర్తి వెంకట శ్రీనివాసరావును నియమించారు. ఇవాళ చంద్రబాబును విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కలిశారు. అవనిగడ్డ నియోజకవర్గ ఇంఛార్జ్ బాధ్యతలు ఇస్తున్నామని.. అవనిగడ్డలో సీనియర్ నేత, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి పనిచేయాలని చంద్రబాబు శ్రీనివాసరావుకు సూచించారు. విక్కుర్తి శ్రీనివాసరావు పారిశ్రామికవేత్తకాగా.. గత ఎన్నికల్లో అవనిగడ్డ పార్టీ నుంచి జనసేన పార్టీ తరపున టికెట్ ఆశించారు. కానీ ఎన్నికలకు ముందు




పరిణామాలు మారడంతో.. టీడీపీ ఇంఛార్జ్‌గా ఉన్న మండలి బుద్ధ ప్రసాద్ అనూహ్యంగా జనసేన పార్టీలో చేరారు.. ఆయన అవనిగడ్డ నుంచి పోటీచేసి విజయం సాధించారు. 2024 ఎన్నికల తర్వాత అవనిగడ్డ నియోజకవర్గంలో టీడీపీకి ఇంఛార్జ్ లేకుండా పోయారు. కొంతకాలంగా నియోజకవర్గంలో కేడర్ ఇంఛార్జ్‌ను నియమించాలని కోరుతున్నారు. ఈ క్రమంలో విక్కుర్తి శ్రీనివాసరావు కూడా టీడీపీకి దగ్గరయ్యారు.. కూటమి నేతగా నియోజకవర్గంలో కార్యక్రమాలకు హాజరవుతున్నారు. అందుకే అవనిగడ్డ టీడీపీ ఇంఛార్జ్ బాధ్యతల్ని విక్కుర్తికి అప్పగించారు. గతంలో జనసేన పార్టీ కోసం పనిచేసిన శ్రీనివాసరావుకు ఆసక్తికరంగా టీడీపీ ఇంఛార్జ్ పదవి దక్కడం చర్చనీయాంశమైంది. టీడీపీ నుంచి వెళ్లి జనసేనలో చేరి ఎమ్మెల్యే అయిన మండలి బుద్ధ ప్రసాద్‌తో కలిసి కూటమిగా పనిచేయాల్సి వస్తోంది.అడవి ఏనుగుల కోసం కుంకీలను రంగంలోకి దింపిన డిప్యూటీ సీఎంమరోవైపు విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి కూడా టీడీపీ అధిష్టానం ఇంఛార్జ్‌ను నియమించింది. మాజీ ఎమ్మెల్యే బుద్ధా వెంకన్నకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించింది. బుద్ధా వెంకన్న 2019, 2024 ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టికెట్ ఆశించారు.. కానీ రెండుసార్లు ఛాన్స్ దక్కలేదు. 2024 ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీచేసిన సుజనా చౌదరి విజయం సాధించారు. గత రెండేళ్లుగా అక్కడ టీడీపీకి ఇంఛార్జ్ లేకపోవడంతో పార్టీ అధిష్టానం తాజాగా బుద్ధా వెంకన్నకు ఆ బాధ్యతలు అప్పగించింది. మొత్తం మీద ఉమ్మడి కృష్ణా జిల్లాకు సంబంధించి రెండు నియోజకవర్గాలకు టీడీపీ కొత్త ఇంఛార్జ్‌లను నియమించింది.

# 2024 ఖరీఫ్ పంటల బీమా బకాయిల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**అమరావతి, జులై 25:** కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో మంత్రి అచ్చెన్నాయుడు జరిపిన సంప్రదింపులు ఫలించాయి. 2024 ఖరీఫ్ పంటల బీమా పెండింగ్ బకాయిల విడుదలకు మార్గం సుగమమైంది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న 2024 - ఖరీఫ్ పంటల బీమా బకాయిల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెండింగ్ బీమా నగదు.. రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చర్యలు చేపట్టాయి.గత ప్రభుత్వ వైఫల్యాలతో వ్యవసాయ శాఖలో పేరుకుపోయిన సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రైతుల పక్షాన స్పందించి బీమా బకాయిల విడుదలకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రి అచ్చెన్నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఏపీలో మొత్తం ఓటర్లు 4.16 కోట్లు: సీఈవో వివేక్ యాదవ్



**అమరావతి, జులై 25:** ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 4,16,27,694గా నమోదైందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ(సర్) ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఓటర్ల వివరాలను ఆయన అధికారికంగా ప్రకటించారు. అత్యధికంగా 44,89,488 మంది ఓటర్లకు సరైన అడ్రస్ లేదని సీఈఓ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 15,22,174 మంది ఓటర్లు మరణించినట్లు వెల్లడించారు. అలాగే, 14,43,886 మంది ఓటర్లు మరోచోటుకు బదిలీ అయ్యారని, ఇతర ప్రాంతాల్లో కొత్తగా నమోదైన ఓటర్ల సంఖ్య 7,37,216 గా ఉందన్నారు.ఆచూకీ లభించని ఓటర్ల సంఖ్య 7,77,885 గా తేలిందన్నారు. అలాగే ఇతర కేటగిరీల కింద మరో 8,327 మంది ఓటర్లు ఉన్నారని వివేక్ యాదవ్ వివరించారు. అర్హులైన వారు మళ్లీ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశాని కల్పిస్తోందన్నారు. ఈ నెల 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు సరైన డాక్యుమెంట్లను చూపించి, మరలా ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నట్లు వివేక్ యాదవ్ ప్రకటించారు.

# పీఎం ఈ-బస్ సేవ పథకంతో నూతన శకం - విశాఖకు త్వరలో 100 ఈ-బస్సులు

**విశాఖ:** సింహపురి ఈ-బస్సు డిపో పవర్ రూమ్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్? రెడ్డి ప్రారంభించారు. రవాణా రంగంలో పీఎం ఈ-బస్ సేవ పథకంతో నూతన శకం మొదలవుతోందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలు నడుపుతున్నామన్నారు. విశాఖకు 100 బస్సులు కేటాయించినట్లు పేర్కొన్నారు.విజయవాడ, విశాఖ, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు వంటి నగరాలకు ఎలక్ట్రికల్ బస్సులు రానున్నాయని వెల్లడించారు. పీఎం ఈ-బస్ సేవ పథకం కింద ఏర్పాటవుతున్న సింహపురి ఈ-బస్సు డిపోను పరిశీలించారు. విశాఖకు కేటాయించిన 100 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ఆధునిక పవర్ రూమ్ సిద్ధం చేసినట్లు తెలిపారు. పవర్ రూమ్‌తో పాటు సబ్‌స్టేషన్, ఛార్జింగ్ స్టేషన్ తదితర మౌలిక సదుపాయాలు వేగంగా పూర్తిచేశారు. మరో రెండు నుంచి మూడు నెలల్లో ఈ-బస్సులు అందుబాటులోకి వస్తాయని మంత్రి వెల్లడించారు.విశాఖకు 100 బస్సులు: ఈ-




బస్సులు రాక నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మరో 2 నుంచి 3 నెలల్లో ఈ-బస్సులు అందుబాటులోకి వస్తాయని, రాష్ట్రానికి తొలి దశలో 750 ఈ-బస్సులు వస్తుండగా అందులో విశాఖకు 100 బస్సులు కేటాయించినట్లు మంత్రి మండిపల్లి వెల్లడించారు. ఆర్టీసీని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరంచేయదని, ఎటువంటి అపోహలు వద్దని స్పష్టం చేశారు. ప్రస్తుత బస్సులతోపాటు కొత్త ఈ-బస్సులతో ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి తెలిపారు. పర్యావరణహిత, ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. విజయగీత, విశాఖ జిల్లా ప్రజా రవాణా అధికారి బి. అప్పలనాయుడు, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్లు, ఆర్టీసీ ఇంజినీర్లు, డిపో మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, వివిధ ఆర్టీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తొలిఏకాదశి - దైవదర్శనం: మరోవైపు నేడు తొలిఏకాదశి సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్? రెడ్డి సింహాచలం వరాహ లక్ష్మీ నృసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు మంత్రికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయంలోని ప్రవేశించిన మండిపల్లి ముందుగా కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అంతరాలయంలో అప్పన్నను దర్శించుకుని మట్నక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు మంత్రికి వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అమ్మవారిని గత పది రోజుల్లోనే దర్శించుకున్న భక్తులు సుమారు 2.5 నుంచి 3 లక్షల మంది

**విజయవాడ:** ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనకదుర్గమ్మకు ఆషాఢ మాసం సందర్భంగా సమర్పిస్తున్న సారె ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇవాళ ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, ఈవో వీకే శీనానాయక్ దంపతులు, బోర్డు సభ్యులు కుటుంబ సమేతంగా పాలకమండలి తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సంప్రదాయాలతో సారె సమర్పించేందుకు వచ్చిన బోర్డు సభ్యులకు ఆహ్వానం పలికిన దేవస్థానం అధికారులు - సారె ఇచ్చిన తర్వాత వారికి వేదాశీర్వచనం అందించారు.అత్యంత వైభవంగా బంగారు



బోనం: గత పది రోజుల్లోనే సుమారు 2.5 నుంచి 3 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని సారె సమర్పించినట్లు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో వన్ వే విధానం, వృద్ధుల కోసం లిఫ్ట్ సౌకర్యం, తాగునీరు, అన్నప్రసాదం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టారు. వచ్చే నెలలో నూతన లడ్డూ ప్రసాద భవనం, అన్నప్రసాద భవనం, లడ్డూ పోటును ప్రారంభించనున్నట్లు ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ గాంధీ పేర్కొన్నారు. రేపు తెలంగాణలోని తొమ్మిది ప్రధాన ఆలయాలకు చెందిన ప్రతినిధులు అమ్మవారికి అత్యంత వైభవంగా 'బంగారు బోనం' సారెను సమర్పించనున్నారు. ఉదయం 9 గంటలకు జమ్మిదొడ్డి నుంచి ఈ ఉత్సవం ప్రారంభం కానుందని తెలిపారు.ఇంద్రకీలాద్రిపై అత్యంత వైభవంగా కొనసాగుతున్న ఉత్సవాలు - సారె సమర్పించిన ఛైర్మన్, ఈవో విజయవాడ కనకదుర్గమ్మకు ఆషాఢ మాసం సందర్భంగా ఈరోజు మేము, ఈవో వీకే శీనానాయక్ దంపతులు, బోర్డు సభ్యులు, అర్చకులు, సిబ్బంది తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను సమర్పించి ప్రత్యేక పూజలు చేశాం. ఈ దేవాలయంలో అభివృద్ధి పనులు జరగాలని దానికి ప్రభుత్వం సహకరించాలని కోరుకుంటున్నాం. వచ్చే నెలలో నూతన లడ్డూ ప్రసాద భవనం, అన్నప్రసాద భవనం, లడ్డూ పోటును ప్రారంభించనున్నాం.

# ఏపీ హోంమంత్రి అనిత ఎక్స్ అకౌంట్ హ్యాక్.




**అమరావతి, జులై 25:** ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్ హ్యాక్ అయ్యింది. శుక్రవారం నాడు ఆమె ఖాతాను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు.. అన్ని ట్వీట్లను తొలగించారు. డీపీ కూడా కనిపించడం లేదు. పేరుతో క్రిప్టో కరెన్సీని ప్రమోట్ చేస్తూ హోంమంత్రి అకౌంట్‌లో ఒక స్పామ్ లింక్‌ను ట్వీట్ చేశారు. ఎర్లీ కాంట్రిబ్యూటర్ రివార్డ్స్ అనే పేర్కొనడం గమనార్హం. శుక్రవారం మధ్యాహ్నం ఇది గమనించిన హోంమంత్రి అనిత కార్యాలయ సిబ్బంది అనకాపల్లి జిల్లా నకకపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే ట్విట్టర్ అకౌంట్ హ్యాక్‌పై వంగలపూడి అనిత.. సైబర్ క్రైం ఐజీ రవికృష్ణతో మాట్లాడారు. ఎవరో ఉద్దేశపూర్వకంగానే ఎక్స్ అకౌంట్ హ్యాక్ చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. హ్యాకింగ్‌పై అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.


ఆదివారం, జూలై 26, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పష్టత ఇవ్వాల్సిందే'



**ఢిల్లీ,** నీట్ పేపర్ లీక్‌కు భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వెనక్కి తగ్గట్లేదు. ధర్మేంద్ర రాజీనామా విషయంలో చర్చించేది ఏమీ లేదని సీజేపీ స్పష్టం చేసింది. ఒకవేళ ధర్మేంద్ర రాజీనామా విషయంలో ప్రభుత్వం కుదరదంటే తదుపరి చర్చలకు తావులేదని పేర్కొంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేసింది. లేదంటే తాము కఠిన వైఖరిని అవలంబించాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ మేరకు సీజేపీ అధికార ప్రతినిధి అశుతోశ్ రంకా మీడియాతో వ్యాఖ్యానించారు. "కేంద్రంతో రెండో రోజు సమావేశం శనివారం మధ్యాహ్నం 3.30- 4 గంటల మధ్య జరగనుంది. అయితే దానికి వేదిక ఇంకా ఖరారు కాలేదు. చర్చలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సూత్రప్రాయంగా అంగీకారం కుదిరిన రెండు డిమాండ్లపై మాకు కేంద్రం నుంచి లిఖితపూర్వక హామీ కావాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో మాకు స్పష్టత ఇవ్వాలి. ప్రధాన్ రాజీనామాను కోరుతారా? లేదా? అనే విషయాన్ని కేంద్రం మాకు తెలియజేయాలి. అలా చేయకపోతే మేము కఠిన వైఖరిని అవలంబించాల్సి ఉంటుంది. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో శుక్రవారం జరిపిన సమావేశం ఫలప్రదంగా సాగింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసిన తర్వాత సీజేపీ తన తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తుంది. "
--అశుతోశ్ రంకా, సీజేపీ అధికార ప్రతినిధి'మా ప్రధాన డిమాండ్ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే'నీట్ పేపర్ లీక్ వల్ల మరణించిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం, నిరసనకారులపై పెట్టిన కేసులకు సంబంధించి నిన్న (శుక్రవారం) జరిగిన సమావేశంలో కేంద్రం నుంచి సానుకూల స్పందన వచ్చిందని అశుతోశ్ రంకా వెల్లడించారు. ఈ అంశాలపై ఒక ప్రాథమిక అంగీకారం కుదిరిందన్నారు. "ఆ హామీలపై కేంద్రం నుంచి లిఖితపూర్వక హామీ ఈ రోజు (శనివారం) వస్తుందని భావిస్తున్నాం. అయితే మా ప్రధాన డిమాండ్ అయిన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయంలో ఎటువంటి కచ్చితమైన నిర్ణయాన్ని కేంద్రం తీసుకోలేదు. ప్రధాన్ పదవి నుంచి తప్పుకోరని సంబంధిత వర్గాలు చెబుతున్నట్లు ప్రధాన మీడియా కథనాలు సూచిస్తున్నాయి. ఆయన రాజీనామా చేయకపోతే ప్రభుత్వం ఆ విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. అలా అయితే కేంద్రంతో చర్చలను కొనసాగించడంలో అర్థం లేదు. మేము మా తదుపరి కార్యాచరణకు ప్రణాళికలు వేసుకుంటాం. పేపర్ లీక్‌లు, ఆ తర్వాత జరిగిన విద్యార్థుల ఆత్మహత్యలకు ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించాల్సిందే." అని అశుతోశ్ రంకా స్పష్టం చేశారుఅంతకంటే సిగ్గుచేటు విషయం మరొకటి లేదు : అశుతోశ్ రంకానిరాహార దీక్ష విరమించిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పలువురు విమర్శించడంపైనా అశుతోశ్ రంకా స్పందించారు. అంతకంటే సిగ్గుచేటైన విషయం మరొకటి ఉండదన్నారు. 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి సోనమ్ వాంగ్‌చుక్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తు కోసం ఆయన ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. అలాగే వాంగ్‌చుక్ ప్రభుత్వంతో వ్యక్తిగత ఒప్పందం కుదుర్చుకున్నారని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలపైనా రంకా ఘాటుగా స్పందించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ఏమనుకుంటోందో తమకు తెలియదని చెప్పారు. నిరసనల్లో పాల్గొన్నవారిపై చట్టపరమైన కేసులు ఉండకూడదని, నీట్ పరీక్ష పేపర్ లీక్ వల్ల మరణించినవారి కుటుంబాలకు పరిహారం అందాలని సోనమ్ ప్రభుత్వంతో చర్చలు జరిపారని గుర్తు చేశారు. అలాంటి సోనమ్‌ను ప్రశ్నించడం తగదని అన్నారు. పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తన అనారోగ్య పరిస్థితి నిరసనలను ఆపలేదని చెప్పారు. ఉద్యమం పట్ల తనకున్న నిబద్ధతను పునరుద్ఘాటించారు. శాంతియుతంగా నిరసనలు చేపట్టి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేసినవారికి కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తతరం ప్రశ్నిస్తోంది.. సమాధానం ఇవ్వాల్సిందే




**న్యూఢిల్లీ, జులై 25:** నీట్ పేపర్ లీక్ నిరసనల మధ్య ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరం ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తోందని, యువతకు సమాధానం ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. కొత్తతరంతో తల్లిదండ్రులు ఎక్కువ సమయం గడిపి వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఢిల్లీలో జరిగిన 'విశ్వ మాంగల్య సభ' జాతీయ ప్రబోధన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులను, యువత ఆలోచనా విధానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. నేటి కాలంలో ప్రతీది మొబైల్‌లోనే నిక్షిప్తమై ఉందన్నారు. నేటి కుటుంబాల్లోనూ పరస్పర సంభాషణలు తగ్గిపోతున్నాయిని మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలతో మరింత ఆప్యాయంగా మెలగాలని, వారి కోసం సమయం కేటాయించి మాట్లాడాలని ఆయన హితవుపలికారు. ప్రస్తుతం కొత్తతరం ప్రతి అంశంపై ప్రశ్నలు లేవనెత్తుతోందని, వారికి కేవలం ఆదేశాలు ఇవ్వడం కాకుండా తగిన కారణాలను వివరించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందని అభిప్రాయపడ్డారు. విదేశీ దండయాత్రలు, బ్రిటీష్ పాలన వల్ల భారత ప్రజల ఆలోచనా ధోరణి పూర్తిగా మారిపోయిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ అన్నారు. బ్రిటీష్ పాలన వల్ల మన సాంప్రదాయాలు తప్పని, విదేశీ పద్ధతులే సరైనవనే భావన భారతీయుల్లో పెరిగిందని వ్యాఖ్యానించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. టెక్నాలజీని మానవాళి శ్రేయస్సు కోసం వాడుకోవాలని సూచించారు. అపరిమితమైన కోరికలు, భౌతికవాదం సమాజంలో పోటీని, సంఘర్షణలను పెంచుతాయని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యం గెలిచింది.



**న్యూఢిల్లీ:** విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వా మ్యం, విద్యార్థులు సాధించిన విజ యంగా పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కొన్ని వారాలుగా కొనసాగిన నిరసనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా విద్యార్థులు ఒత్తిడి తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సామూహిక సంకల్పానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు. కాగా, నిరంతర శాంతియుత నిరసనలు మార్పును తీసుకురాగలవని చెప్పడానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక నిదర్శనమని అభిజీత్ దిప్కే తెలిపారు. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మీరు భయపడకపోతే, ఈ ప్రభుత్వానికి తలొగ్గకపోతే, మనం ఎవరితోనైనా రాజీనామా చేయించగలమని చెప్పడానికి ఇది నిదర్శనం' అని అన్నారు. అలాగే నీట్ పేపర్ లీక్ వివాదం తర్వాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల పేర్లను దీప్కే గుర్తు చేసుకున్నారు. వారి స్మృతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని నిరసనకారులను కోరారు. అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిరసన ప్రాంగణంలో విద్యార్థుల సంబరాలు హోరెత్తాయి.

# 26 రోజుల దీక్ష, 11 కిలోల బరువు తగ్గా- ఇంకా నా నిజాయితీని నిరూపించుకోవాలా?



**ఢిల్లీ:** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టిన ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, తన దీక్ష విరమణపై వస్తున్న విమర్శలకు ఘాటుగా స్పందించారు. కేంద్ర ప్రభుత్వంతో తెరవెనుక ఒప్పందం చేసుకున్నానంటూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలు తనను తీవ్రంగా కలిచివేశాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష చేస్తే, ఇప్పుడు తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన వీడియో సందేశంలో వాంగ్‌చుక్ భావోద్వేగంగా మాట్లాడారు. "26 రోజుల పాటు ఆహారం తీసుకోకుండా ఢిల్లీలోని మండుటెండల్లో దీక్ష చేశాను. ఈ క్రమంలో నేను 11 కిలోల బరువు కోల్పోయాను. కండరాల శక్తి తగ్గిపోయింది. శరీర అవయవాలు, మెదడు కూడా కోలుకోలేని స్థాయిలో దెబ్బతినే పరిస్థితి వచ్చింది. అయినప్పటికీ నేను ఎవరితో దీక్ష విరమించాను? ఎందుకు వారి చేతుల మీదుగానే విరమించాను? నేను ఏదైనా డీల్ చేసుకున్నానా? అనే విషయాలపై ఎవరికైనా సమాధానం చెప్పాలా?" అని ప్రశ్నించారు. 'దేశం సిగ్గుపడాలి'"ఒకవేళ నేను నిజంగానే బేరసారాలు చేయాలనుకుని ఉంటే 26 రోజుల పాటు ఆకలితో ఎందుకు ఉండాలి? ఏసీ గదిలో కూర్చుని మాట్లాడుకునే అవకాశం నాకు లేదా? ఢిల్లీ రోడ్లపై కూర్చుని ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఎందుకు నిరాహార దీక్ష చేయాలి?" అంటూ విమర్శకులపై మండిపడ్డారు. ఇలాంటి ఆరోపణలు చేసే వారి మనస్తత్వాన్ని చూసి దేశం సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. అయితే, తనపై విమర్శలు చేస్తున్న వారిని తాను వ్యక్తిగతంగా తప్పుపట్టడం లేదని వాంగ్‌చుక్ చెప్పారు. చాలా మందికి తాను ఎదుర్కొన్న పరిస్థితులు, తన కుటుంబం గత కొన్ని రోజులుగా ఎదుర్కొన్న ఒత్తిళ్లు తెలియవని పేర్కొన్నారు. అందుకే ఎవరినైనా నమ్మే ముందు వారు రాజకీయ విద్వేషంతో మాట్లాడుతున్నారా? లేక తటస్థంగా స్పందిస్తున్నారా? అనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని సూచించారు. కాగా, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు మద్దతుగా సోనమ్ వాంగ్‌చుక్ జూన్? నెల చివర్లో నిరాహార దీక్ష ప్రారంభించారు. దేశంలోని పోటీ పరీక్షల నిర్వహణ వ్యవస్థలో సమూల మార్పులు తేసుకురావాలని, పేపర్ లీకేజీలను పూర్తిగా అరికట్టేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేందర్ సింగ్ వాంగ్‌చుక్‌ను మెదాంతా ఆసుపత్రిలో కలిసి చర్చించారు. కేంద్రం నుంచి లిఖితపూర్వక హామీ ఇచ్చిన తర్వాతే ఆయన దీక్షను విరమించారు. మొదట మౌఖిక హామీలు వచ్చినప్పటికీ వాటితో సరిపెట్టకుండా అధికారిక పత్రం ఇవ్వాలని వాంగ్‌చుక్ పట్టుబట్టినట్లు తెలుస్తోంది. దీంతో దీక్ష విరమణ మరో రెండు రోజులు ఆలస్యమైనట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు, నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు కేంద్రంతో చర్చలు కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే, సీజేపీ ఆందోళనల నేపథ్యంలో ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. జంతర్‌మంతర్ పరిసర ప్రాంతాల్లో నిరసనలు కొనసాగే అవకాశం ఉండటంతో సెంట్రల్ ఢిల్లీలోని 17 మెట్రో స్టేషన్లను శనివారం తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్సీ) ప్రకటించింది. భద్రతా కారణాలతో వరుసగా నాలుగో రోజు మెట్రో స్టేషన్లను మూసివేయడం గమనార్హం.

# సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు టైఫాయిడ్




**ఢిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అనారోగ్యానికి గురయ్యారు. నీట్ పేపర్ లీక్‌పై నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన ఆయనకు టైఫాయిడ్ వచ్చింది. తనకు టైఫాయిడ్ వచ్చిన విషయాన్ని సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా అభిజీత్ దీప్కే వెల్లడించారు. తనకు టైఫాయిడ్ వచ్చిందని, చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల వైద్య పరీక్షలు చేయించగా వ్యాధి నిర్ధారణ అయినట్లు చెప్పారు. ప్రస్తుతం రోజుకు రెండుసార్లు ఇంట్రావీనస్ (×ఎ) చికిత్స తీసుకుంటున్నట్లు దీప్కే పేర్కొన్నారు. తాను అనారోగ్యానికి గురైనా విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష మాత్రం కొనసాగుతుందని చెప్పారు. అలాగే, నీట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి ఒదేనని అభిజీత్ తన వీడియో సందేశంలో తేల్చి చెప్పారు. మరోవైపు, దీప్కేతో పాటు పలువురు సీజేపీ మద్దతుదారులు, కార్యకర్తలు కూడా అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది. వీడియోలో ఏముందంటే..?'అందరికీ నమస్కారం. కొన్ని రోజులుగా నా ఆరోగ్యం బాగోలేదని మీ అందరికీ తెలుసు. అందుకే రక్త పరీక్షలు చేయించాను. రిపోర్టుల్లో టైఫాయిడ్ అని నిర్ధారణ అయింది. చికిత్స కొనసాగుతోంది. నాకు ప్రతి ఉదయం, సాయంత్రం ఐవీ డ్రిప్స్ పెడుతున్నారు. దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బొద్దింకలందరికీ నేను నిజంగా ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నా. మీ వల్లే ఈ ఉద్యమం ఇంత విజయవంతమైంది. మీ అందరికీ చాలా చాలా ధన్యవాదాలు. ఈ ఉద్యమాన్ని ఇంత పెద్ద విజయంగా మార్చినందుకు మీ అందరికీ అభినందనలు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ చేపట్టిన ఉద్యమం కొనసాగుతుంది' అని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.

# భారతీయులు ఉన్న నౌకపై ఇరాన్ జలాల్లో దాడి.. 28 మంది సురక్షితం

28 మంది భారతీయులు పనిచేస్తున్న నౌకపై ఇరాన్ జలాల్లో దాడి జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ కలగలేదని, భారతీయులు సహా నౌకలోని సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. మొజాంబిక్ దేశానికి చెందిన ఐఎంవో నెం. 8818219 అనే దిశ పేరుగల నౌకపై దాడి జరిగిందని రాయబార కార్యాలయం తెలిపింది. ఈ ఘటనపై సంబంధిత అధికారులను సంప్రదిస్తున్నామని తెలిపింది. దాడి జరిగిన నౌకలో 28 మంది భారతీయ సిబ్బంది ఉన్నారని, వారంతా సురక్షితంగా ఉన్నారని వివరించింది. అధికారులను సంప్రదిస్తూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని రాయబార కార్యాలయం తెలిపింది. అయితే, ఈ దాడికి కారకులు ఎవరు, ఎలా దాడి జరిగింది అనే వివరాల్ని మాత్రం అధికారులు వెల్లడించలేదు. నౌకకు ఏమైనా నష్టం వాటిల్లిందా అనే విషయంలో కూడా స్పష్టత లేదు. రోజే కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఈ తరహా దాడుల్ని ఖండించారు. వాణిజ్య నౌకలు, పౌర నౌకలపై జరుగుతున్న దాడులను ఆయన ఖండించారు.

# మహారాష్ట్ర టెట్ పేపర్ లీక్ సూత్రధారి.. బీహార్‌లో అరెస్ట్



**ముంబై:** మహారాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీఈటీ) ప్రశ్నాపత్రం లీక్ కేసులో ప్రధాన సూత్రధారి కొన్ని నెలలుగా పరారీలో ఉన్నాడు. చాలా కాలం పోలీసుల కళ్లగప్పి తప్పించుకుంటున్నాడు. అతడు బీహార్‌లో ఉన్నట్లు తెలుసుకున్న మహారాష్ట్ర పోలీసులు అక్కడకు వెళ్లి అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర టెట్ పేపర్ లీక్ ప్రధాన సూత్రధారి బిజేంద్ర గుప్తా, ఈ కేసులో నిందితుడైన అతడి అనుచరుడ్ని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ట్రాన్సిట్ రిమాండ్‌పై మహారాష్ట్రకు తీసుకువచ్చి టెట్ పేపర్ లీక్ నెట్‌వర్క్, ఇలాంటి కేసుల్లో అతడి ప్రమేయాన్ని ప్రశ్నించనున్నారు. దేశవ్యాప్తంగా ఇతర పరీక్షా పత్రాల లీక్ సిండికేట్‌లతో బిజేంద్ర గుప్తాకు ఉన్న సంబంధాలను కూడా పోలీస్ అధికారులు పరిశీలిస్తున్నారు. కాగా, మహారాష్ట టెట్ పేపర్ లీక్ కేసులో బిజేంద్ర గుప్తా భార్యతో సహా 12 మంది నిందితులను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. కొన్ని నెలలుగా పరారీలో ఉన్న బిజేంద్ర గుప్తా, అతడి అనుచరుడి అరెస్ట్‌తో ఈ సంఖ్య 14కు చేరింది. దేశవ్యాప్తంగా అనేక పరీక్షల ప్రశ్నపత్రాల లీక్ కేసులతో బిజేంద్ర గుప్తాకు సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. దీనిపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# విద్యార్థులకు మోదీ క్షమాపణలు చెప్పాలి- మూడు డిమాండ్ల విషయంలో రాజీ లేదు



**ఢిల్లీ:** నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై కొనసాగుతున్న ఆందోళనల మధ్య కేంద్ర ప్రభుత్వంపై లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని భారతదేశ గతంగా, నిరసన తెలుపుతున్న విద్యార్థులను దేశ భవిష్యత్?గా అభివర్ణించారు. దేశ భవిష్యత్తుతో ఎవరూ పోరాడలేరని అన్నారు. అలాగే వారి మూడు ప్రధాన డిమాండ్లు రాజీలేనివి అని స్పష్టం చేశారు. శనివారం ఢిల్లీలోని తన నివాసంలో ఆందోళన చేస్తున్న విద్యార్థుల ప్రతినిధులతో రాహుల్ గాంధీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గాయపడిన ఓ విద్యార్థినితో పాటు పలువురు విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, విద్యార్థుల ప్రధాన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే విద్యార్థులు ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదని, తమ హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. "మొత్తం ప్రభుత్వ వ్యవస్థ మీపై దాడి చేస్తోంది. కానీ ఎంతటి ప్రభుత్వ బలం వచ్చినా మీ సంకల్పాన్ని దెబ్బతీయలేరు. మిమ్మల్ని బెదిరించవచ్చు, అడ్డుకునే ప్రయత్నం చేయవచ్చు. ఇంటర్నెట్‌ను నిలిపివేయవచ్చు. బెదిరింపులకు పాల్పడవచ్చు లేదా ఇతర ఆంక్షలు విధించవచ్చు. అయినా వెనక్కి తగ్గాల్సిన అవసరం లేదు. మీరు దేశ భవిష్యత్. భవిష్యత్తుతో ఎవరూ పోరాడలేరు. నరేంద్ర మోదీ గతం. ఆ గతం ఎప్పుడూ భవిష్యత్తును జయించలేదు" అని వ్యాఖ్యానించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలన్న విద్యార్థుల డిమాండ్‌పై ఎలాంటి రాజీ ఉండదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. . అవినీతి, అసమర్థత, బాధ్యతారా హిత్యానికి ఆయ న ప్రతీకగా మారారని ఆరోపించారు. ఆయనను మరో శాఖకు మార్చే ఆలోచన కేంద్ర మంత్రివర్గంలో జరుగు తోం దనే ప్రచారం వినిపిస్తోం దని, అలాంటి చర్య వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నారు. విద్యార్థుల డిమాండ్ స్పష్టంగా మంత్రి పదవి నుంచి తొలగించడమేనని, అది చర్చించదగిన అంశం కాదని పేర్కొన్నారు. అవినీతి, అసమర్థత, బాధ్యతారాహిత్యం కారణంగానే ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారని చెప్పారు. విద్యార్థుల నిరసనల సందర్భంగా గాయపడిన యువతను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక యువకుడి కంటికి పెల్లెట్ తగిలి చూపు కోల్పోయే ప్రమాదం ఉందని, పలువురు విద్యార్థులు లాఠీచార్జీల్లో గాయపడ్డారని ఆరోపించారు. అలాగే తనతో సమావేశమైన ఓ విద్యార్థిని కాలు లిగమెంట్ గాయంతో బాధపడుతోందని చెప్పారు. విద్యార్థులపై జరిగినట్లు ఆరోపణలు వస్తున్న బలప్రయోగానికి కారణమైన వారిపై విచారణ జరిపి, బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నీట్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన పరిణామాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ మొత్తం వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు, దేశ భవిష్యత్తుకు క్షమాపణ చెప్పాలని కోరారు. విద్యార్థులపై జరిగిన చర్యలు దేశ యువత మనోభావాలను దెబ్బతీశాయని పేర్కొంటూ, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నీట్-యూజీ ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షల నిర్వహణలో సంస్కరణలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వంటి డిమాండ్లతో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో దేశ రాజధానిలో నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ విమర్శలు కూడా మరింత తీవ్రంగా మారుతున్నాయి.

# సంపాదకీయం

## కాక్రోచ్ ఉద్యమాన్ని హైజాక్ చేసే యత్నాలు




విద్యార్థుల ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు కాంగ్రెస్, ఆప్ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. తమ కంట్రోల్‌లో తీసుకునేందుకు రాహుల్ నానా యాతన పడుతున్నారు. తానే ముందుండి ఇదంతా నడిపిస్తున్న ట్లుగా వ్యవహరించారు. ప్రధాని మోడీ నివాసం ముందు ఆకస్మిక ధర్నాకు దిగడం, రాష్ట్రాల్లో మద్దతుగా కాంగ్రెస్ ఆందోళనలకు దిగడం చూస్తుంటే కాంగ్రెస్ రాజకీయ లబ్ది పొందేందుకు ఎత్తులు వేస్తోందని అర్థం అవుతోంది. అభిజిత్ దీప్కే వెనకాల కాంగ్రెస్ ఉందా లేదా అన్నది తెలియదు. ఒకవేళ ఉంటే విద్యార్థులు వెంటనే కాంగ్రెస్‌ను పక్కన పెట్టాలి. ఎందుకంటే విద్యార్థుల ఉద్యమం పక్కదారి పట్టే అవకాశం ఉంది. విద్యార్థులు ఉద్యమించడం ద్వారా ఒక్క నీట్ సమస్య కాకుండా అనేక సమస్యలు, ముఖ్యంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే ఛాన్స్ ఉంటుంది. కాంగ్రెస్‌ను దగ్గరకు రానీయనంతవరకు అభిజిత్ దీప్కే ఉద్యమానికి ఢోకా ఉండదు. ఎందుకంటే నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. యువత కూడా జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసనకు రావడంలో నిజాయితీ ఉంది. సోమవారం పార్లమెంట్ మార్చ్ సందర్భంగా పోలీసులు, నిరసనకారులకు మధ్య హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో రెండు వర్గాలు గాయపడ్డాయి. ఈ ఉద్యమంలో ప్రధాన ఎజెండా పేపర్ లీకుల నుంచి విషయం తప్పుదారి పడుతున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమంలో యువత పాల్గొంటున్నప్పటికీ, వారితో పాటు కొన్ని మత శక్తులు కూడా ప్రవేశించాయని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా జంతర్ మంతర్ వద్ద అసలైన ఎజెండా పక్కకు పోయి రామమందిరం, హిందూ దేవతల్ని తిట్టడం, జర్నలిస్టులపై దాడులు, భారత సైన్యంపై విద్వేష వ్యాఖ్యలు, జిహాద్ నినాదాలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని శక్తులు ఈ ఉద్యమాన్ని హైజాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థి ఉద్యమం మత ఉద్యమంగా మారుతుందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవైపు, నిహాంగ్ సిక్కులు కత్తులు, కిర్పాన్లు, ఈటెలతో కనిపించడం మరింత వివాదాస్పదమైంది. వీటిని ఊపుతూ ప్రదర్శనలు చేయడంపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. పలువురు మేధావులు కూడా ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన సమన్వయం లేకపోతే ప్రశాంతమైన ఉద్యమం బయటి శక్తుల ప్రయోజనాలకు ఉపయోగించే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. బుధవారం రాత్రి యూట్యూబర్లపై దాడి, నిరసనకారులు–నిహాంగ్ సిక్కులకు మధ్య ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు చేరుతుండటం మహిళల భద్రతకు ప్రమాదంగా మారింది. ఒక యువతిపై లైంగిక వేధింపులకు ప్రయత్నిస్తున్న వీడియో బయటకు రావడం మరింత ఆందోళనకు గురిచేసింది. పేపర్ లీక్ అంశాలతో పాటు మతం, ప్రాంతీయ ఉద్యమాలు, రాజకీయ అంశాలు ప్రస్తావనకు వస్తుండటం చూస్తే ఉద్యమం అసలు లక్ష్యం బలహీనపడుతుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై గత కొద్ది రోజులుగా జంతర్‌మంతర్ దగ్గర విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. చలో పార్లమెంట్ ముట్టడి సందర్భంగా విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీఛార్జ్ నిర్వహించారు. దీంతో చాలా మంది బాలికలకు తీవ్ర గాయాలయ్యాయి. పలువురి పరిస్థితి విషమంగా కూడా మారింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యాయి. దీంతో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులకు మద్దతు లభించింది. సినీ, క్రికెటర్లు, విపక్ష రాజకీయ నాయకుల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. ఈ క్రమంలో తాజాగా జంతర్‌మంతర్ దగ్గర కిలోమీటర్ దూరంలో ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మరోవైపు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు సంతాపంగా గాంధీ స్మృతి వనం దగ్గర నివాళులర్పించారు. విద్యార్థులకు ఇండియా కూటమి అండగా ఉంటుందని రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇదంతా కూడా కాంగ్రెస్ ఉద్యమాన్ని తన గుప్పిట్లోకి తీసుకుని పోయే యత్నంగా గోచరిస్తున్నది. గత రెండు నెలలుగా పెద్దగా పట్టించుకోని కాంగ్రెస్ అకస్మాత్తుగా ఇప్పుడు ముందువరసలోకి రావడానికి యత్నిస్తోంది. బిజెపి కూడా ఇంతకాలం తాత్సారం చేస్తూ వచ్చింది. పరీక్షలో అక్రమాల ఆరోపణలు, పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న వినీత్ జోషిని ఆ పదవి నుంచి తప్పిస్తూ, ఆయన స్థానంలో నరేశ్ పాల్ గంగ్వార్ ను నియమించింది. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కేంద్ర ప్రభుత్వం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన గంగ్వార్, కేంద్రంతో పాటు రాజస్థాన్ ప్రభుత్వంలో కూడా పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా కూడా సేవలందించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పేపర్ లీక్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సజిపి ప్రధాన డిమాండ్‌గా పెట్టుకుంది. కానీ కేంద్రం ఈ డిమాండ్‌ను పక్కన పెట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఈ నిరసనలో పాల్గొని నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. దీంతో ఉద్యమం మరింత ఉధృతమైంది. జూలై 20న 'చలో పార్లమెంట్' కార్యక్రమానికి పిలుపునివ్వగా, నిరసనకారులు, ఢిల్లీ పోలీసుల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల అనంతరం కేంద్ర ప్రభుత్వం పలుమార్లు సిజిపి ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించింది. అయితే, కేంద్ర మంత్రులే జంతర్ మంతర్ లేదా నిరసన ప్రాంతానికి సమీపంలోని వేదికకు రావాలని కాక్రోచ్ పార్టీ స్పష్టం చేసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటుండగా, రానున్న రోజుల్లో ఈ అంశంపై మరిన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఉద్యమం పక్కదాని పట్టకుండా, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా చూసుకోవాల్సన బాధ్యత అభిజిత్ దీప్కేతో పాటు, ఆయన అనుచరులపై ఉంది.

# నా దీక్షనే అనుమానిస్తారా...?

- కేంద్రంతో లాలూచీ పడతాననుకున్నారా..
- విమర్శలపై సోనమ్ వాంగ్‌చుక్ ఘాటు స్పందన



**న్యూఢిల్లీ,జూలై25:** దాదాపు 26 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఇటీవల కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ సమక్షంలో దీక్షను విరమించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్ నెరవేరకపోయినా తాను ఎందుకు నిరాహార దీక్ష విరమించాల్సి వచ్చిందో తాజాగా సోనమ్ వివరించారు. ప్రభుత్వంతో ఎలాంటి రహస్య ఒప్పందమూ చేసుకోలేదని, నిరసనకారుల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై హింసాత్మక చర్యలు జరిగే అవకాశం ఉందన్న ఆందోళన తనకు కలిగిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు. గతంలో లడఖ్‌లో జరిగిన పోలీసు చర్యల మాదిరిగా పరిస్థితి మారకూడదనే ఉద్దేశంతో ఉపవాసాన్ని ముగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం నుంచి కొన్ని అంశాలపై లిఖితపూర్వక హామీ లభించిందని ఆయన తెలిపారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన వారిపై ప్రతీకార చర్యలు ఉండవని, వారి సమస్యలపై చర్చ కొనసాగుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చిందని వాంగ్‌చుక్ పేర్కొన్నారు (ఔఇఇ÷ ÷ఔసనీబిబిబి). అయితే, దీక్ష విరమించడం అంటే ఉద్యమం ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. కాగా, జంతర్ మంతర్‌లో నిరసన చేపడుతున్న సీజేపీ నేతలు మాత్రం తమ ఆందోళన కొనసాగుతుందని ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమం ఆగదని వారు వెల్లడించారు. పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ 26 రోజులు చేసిన నిరాహార దీక్షను కేంద్రమంత్రుల సమక్షంలో విరమించిన నేపథ్యంలో.. డీల్ కుదిరిందంటూ ఆయనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. వీటిని ఆయన తీవ్రంగా ఖండించారు. 'నేను చేసిన దీక్ష ఎంత స్వచ్ఛమైందో నిరూపించుకునేందుకు సర్టిఫికెట్ కావాలా.. అని ప్రశ్నించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. అలాగే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుండానే దీక్ష విరమించడంపైనా స్పందించారు. దీక్ష విరమించినప్పటి నుంచి చాలా మంది నాకు ఫోన్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు చూపిస్తూ.. మీపై పలు సందేహాలు వస్తున్నాయని చెప్తున్నారు. కేంద్రమంత్రుల సమక్షంలోనే ఎందుకు దీక్ష విరమించారు.. ఏం ఒప్పందం జరిగింది.. అని అడుగుతున్నారు. నేను నిరాహార దీక్ష ఎంత పవిత్రంగా చేశానో ఎవరి నుంచైనా సర్టిఫికెట్ తీసుకోవాలా.. ఇలా బేరాలు కుదుర్చుకోవాల్సి వస్తే.. ఎవరైనా 26 రోజులు ఆకలితో ఉంటారా.. దిల్లీ ఎండలో రోడ్డు పక్కన కూర్చునే బదులు.. ఏసీ గదిలో కూర్చొని డీల్ చేసుకోలేనా' అని తనపై వస్తోన్న విమర్శలకు వాంగ్‌చుక్ కౌంటర్ ఇచ్చారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనేది కచ్చితంగా ముఖ్యమైన విషయం. అయితే నిరసనకారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా నిరోధించడమే నాకు ప్రాధాన్య అంశంగా అనిపించింది. అందుకే కేంద్రంతో చర్చల సమయంలో రాజీనామా గురించి నేను డిమాండ్ చేయలేదు. రాజీనామాను వ్యక్తిగతంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉందని అనుకోవడం లేదు. దీన్ని కేంద్రం పెద్ద విషయంగా భావించడం లేదు. రాజీనామా అంశాన్ని నిరాకరించడం వల్ల అపారనష్టాన్ని చవిచూస్తోంది. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజారుతోంది. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. రాజీనామా విషయంలో ఎటూ తేల్చకుండా కేంద్రం ఎక్కువ కాలం నాన్చలేదు. కొన్నిరోజుల్లో మంత్రి రాజీనామా సమర్పిస్తారని నాకు తెలుసు. అందుకే ఆ విషయంలో నేను మరీ ఎక్కువ ఒత్తిడి చేయలేదు' అని వాంగ్‌చుక్ వివరించారు. దీక్ష కొనసాగిస్తున్న సమయంలో.. దిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు సోనమ్ వాంగ్‌చుక్‌ను జంతర్‌మంతర్ నుంచి సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి పరిస్థితులపై తాజాగా వాంగ్‌చుక్ స్పందించారు. ఆ ఆసుపత్రి జైలులా అనిపించింది. ఒక ఖైదీ కంటే తీవ్రంగా పరిగణించారు. చుట్టూ ఆంక్షలే. నేను నా గది నుంచి కూడా రాలేకపోయా. ఎవరిని కలవడానికి అనుమతించలేదు. ముగ్గురు బంధువులను మాత్రం నావద్దకు రానిచ్చారు అంటూ వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఆయన భార్య గీతాంజలి దిల్లీ హైకోర్టులో పిటిషన్ వేయడంతో.. అక్కడి నుంచి మేదాంత ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే.

# అనారోగ్యానికి గురయిన అభిజిత్ దీప్కే

- టైఫాయిడ్ వచ్చిందని స్వయంగా వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై25:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అనారోగ్యానికి గురయ్యారు. నీట్ పేపర్ లీక్‌పై నెల రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన ఆయనకు టైఫాయిడ్ వచ్చింది. తనకు టైఫాయిడ్ వచ్చిన విషయాన్ని సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా అభిజీత్ దీప్కే వెల్లడించారు. తనకు టైఫాయిడ్ వచ్చిందని, చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల వైద్య పరీక్షలు చేయించగా వ్యాధి నిర్ధారణ అయినట్లు చెప్పారు. ప్రస్తుతం రోజుకు రెండుసార్లు ఇంట్రావీనస్ చికిత్స తీసుకుంటున్నట్లు దీప్కే పేర్కొన్నారు. తాను అనారోగ్యానికి గురైనా విద్యా వ్యవస్థలో జవాబుదారీ తనం కోరుతూ చేపట్టిన నిరసన దీక్ష మాత్రం కొనసాగుతుందని చెప్పారు. అలాగే, నీట్ పేపర్ లీక్ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని అభిజీత్ తన వీడియో సందేశంలో తేల్చి చెప్పారు. మరోవైపు, దీప్కేతో పాటు పలువురు సీజేపీ మద్దతుదారులు, కార్యకర్తలు కూడా అనారోగ్యానికి గురైనట్లు తెలుస్తోంది. 'అందరికీ నమస్కారం. కొన్ని రోజులుగా నా ఆరోగ్యం బాగోలేదని మీ అందరికీ తెలుసు. అందుకే రక్త పరీక్షలు చేయించాను. రిపోర్టుల్లో టైఫాయిడ్ అని నిర్ధారణ అయింది. చికిత్స కొనసాగుతోంది. నాకు ప్రతి ఉదయం, సాయంత్రం ఐవీ డ్రిప్స్ పెడుతున్నారు. దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బొద్దింకలం దరికీ నేను నిజంగా ధన్యవాదాలు చెప్పాలనుకుం టున్నా. మీ వల్లే ఈ ఉద్యమం ఇంత విజయవం తమైంది. మీ అందరికీ చాలా చాలా ధన్యవాదాలు. ఈ ఉద్యమాన్ని ఇంత పెద్ద విజయంగా మార్చినందుకు మీ అందరికీ అభినందనలు. నీట్ పేపర్ లీక్ వివాదంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ చేపట్టిన ఉద్యమం కొనసాగుతుంది' అని అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు.

# నీట్ రద్దుతో విద్యార్థుల్లో పెరిగిన పట్టుదల

**మరింత మెరుగైన ప్రతిభ కోసం కష్టపడ్డారు**

**ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్య**



**న్యూఢిల్లీ,జూలై25:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్షల పేపర్ లీకేజీల వివాదంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భిన్నంగా స్పందించారు. పేపర్ లీక్‌లు జరిగినప్పుడు మొదట్లో విద్యార్థులు తీవ్రంగా బాధపడినప్పటికీ, ఆ తర్వాత ఆ సవాలును స్వీకరించి మరింత బాగా చదివి ప్రతిభను మెరుగుపరుచుకున్నారని ఆమె తెలిపారు. ముందు బాధనిపించింది.. తర్వాత దాన్నే అవకాశంగా మలచుకుని మెరుగ్గా రాశామని పలువురు విద్యార్థులు చెబుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలపై ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. పరీక్షల పవిత్రతను దెబ్బతీసిన వారిపై సత్వర చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్పందించారని మంత్రి చెప్పారు. నిందితుల అరెస్టులు, సకాలంలో మళ్లీ పరీక్షలు నిర్వహించడం, ఫలితాలను విడుదల చేయడం ద్వారా విద్యార్థులు తమ ఉన్నత విద్య వైపు అడుగులు వేయగలుగుతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ సున్నితమైన అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ చర్యల వల్ల ప్రతిపక్షాల విమర్శలకు విలువే లేకుండా పోయింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు, పేపర్లను అమ్మిన, కొనుగోలు చేసిన నేరస్తుల అరెస్టులు శరవేగంగా జరుగుతున్నాయి' అని ఆమె స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా ప్రక్షాళన చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్టీఏకు చెందిన 47 మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని ఆమె పేర్కొన్నారు.

## బద్రీనాథ్‌లో నారాయణుడిని లక్ష్మీదేవి ఎలా రక్షించింది? ఆరు నెలల పాటు వెలిగే అఖండ దీప రహస్యమిదే!

బద్రీనాథ్ ధామం భారత్‌లోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అలకనంద నది ఒడ్డున గల అత్యంత ప్రసిద్ధ వైష్ణవ దివ్యక్షేత్రం. ఇది హిందువుల పవిత్రమైన చార్ ధామ్ యాత్రలో ఒకటిగాను, 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ఒకటిగాను ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శ్రీ మహావిష్ణువు బద్రీనాథుడుగా పూజలందుకుంటున్నాడు. ఈ పవిత్ర క్షేత్రంలో శ్రీ మహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్లే తొలి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా జరుపుతారు. ఈ సందర్భంగా బద్రీనాథ్ క్షేత్ర విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.బదరి వృక్షంగా నారాయణుని రక్షించిన లక్ష్మీదేవిపవిత్ర హిమాలయ పర్వత సానువుల్లో కొలువై ఉన్న శ్రీ బద్రీనాథ్ ధామం సనాతన ధర్మంలోని అత్యంత పవిత్రమైన తీర్థ క్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. నరనారాయణులు తపస్సు చేసిన ఈ పవిత్ర క్షేత్రంలో నారాయణుడు ఇక్కడ అధిష్టాన దైవంగా భగవాన్ బద్రీ విశాల్ గా వెలసి ఉన్నాడు. బద్రీనాథ్?లో అతి శీతల వాతావరణంలో నారాయణుడు కఠోర తపస్సులో లీనమై ఉన్నప్పుడు, లక్ష్మీదేవి మంచు నుంచి రక్షించడానికి బదరి అంటే రేగు వృక్ష రూపాన్ని ధరించిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే ఈ ప్రదేశానికి బదరీనాథ్ అనే పేరు వచ్చింది. ఇక్కడ వెలసిన నారాయణుడు బద్రీ విశాల్ గా ప్రసిద్ధి చెందాడు.ఆలయ విశేషాలుబద్రీనాథ్ క్షేత్రంలో 8వ శతాబ్దంలో ఆది శంకరాచార్యులు ప్రతిష్టించారు. ఇక్కడ కొలువై ఉన్న విగ్రహం సాలగ్రామంతో తయారు చేయబడి ఉంటుంది. ఈ నారాయణుని విగ్రహం పద్మాసన భంగిమలో, ధ్యాన ముద్రలో ఉంటుంది. ఈ నారాయణుడు పరమ శాంతికి, మోక్షమార్గాన్ని చూపిస్తాడని నమ్మకం.

మూడు తాళాలతో తెరచుకుని తలుపులుసాధారణంగా ఏ గుడి తలుపులైనా ఒక తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాలు ఉంటేనే తెరుచుకుంటాయి. ఈ మూడు తాళాలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉండడం విశేషం. వీటిలో ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ ధామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది.బద్రీనాథ్ మహత్యం ఇదే!ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా బద్రీనాథ్ ఆలయం ఏడాదిలో ఆరు నెలలు అక్షయ తృతీయ నుంచి దీపావళి వరకు




మాత్రమే తెరచి ఉంటుంది. దీపావళి రోజు ఆలయాన్ని మూసే ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అలాగే అఖండ దీపాన్ని నెయ్యితో వెలిగిస్తారు. ఆరు నెలల తర్వాత అక్షయ తృతీయ రోజు తలుపులు తెరచి చూస్తే స్వామికి అలంకరించిన నెయ్యి చెక్కు చెదరకుండా అలాగే ఉంటుంది. అదేవిధంగా అఖండ దీపం కూడా దేదీప్యమానంగా వెలుగుతూనే ఉంటుంది. ఇది బదరి నారాయణుని మహిమకు నిదర్శనం.దేవతలచే పూజలుబదరీనాథ్ ఆలయం మూసి ఉన్న ఆరు నెలల కాలం దేవతలు, సప్తర్షులు నారాయణుని పూజిస్తారంట! అందుకే ఆరు నెలల తర్వాత చూసినా నారాయణునికి అలంకరించిన పువ్వులు వాడిపోకుండా తాజాగా ఉండడం విశేషం. ఆలయ తలుపులు తెరచిన రోజును జ్యోతిదర్శనమని పిలుస్తారు. ఈ దర్శనం కోసం దేశం నలుమూలల నుంచి భక్తులు విశేషంగా తరలి వస్తారు. అంతేకాదు స్వామివారి విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు.తప్త కుండ్ఆలయానికి సమీపంలోనే వేడి నీటి బుగ్గ ఉంది. భక్తులు ఇందులో స్నానం చేసిన తర్వాతే ఆలయ దర్శనానికి వెళ్తారు. ఈ నీటిలో స్నానం చేయడం వల్ల చర్మ వ్యాధులు, ఇతర రుగ్మతలు తొలగుతాయని విశ్వాసం.బ్రహ్మ కపాలంబదరీనాథ్ ఆలయం సమీపంలో వెలసిన బ్రహ్మ కపాలం సాక్షాత్తు శివుని చేతి నుంచి ఊడి పడిన బ్రహ్మ కపాలమని స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. బద్రీనాథ్ వచ్చే భక్తులు ఇక్కడ తమ పూర్వీకుల ఆత్మలకు శాంతి కలగాలని ప్రత్యేక పూజలు, శ్రాద్ధ కర్మలు నిర్వహిస్తారు. సాధారణంగా ఇళ్లల్లో చేసే శ్రాద్ధ కర్మల కంటే, ఈ పవిత్రమైన ప్రదేశంలో పితృదేవతలకు తిల తర్పణం, పిండప్రదానాలు సమర్పించడం వల్ల పితృదేవతలకు ముక్తి లభిస్తుందని విశ్వాసం.యాత్రాఫలంఛార్‌థామ్ యాత్రలో బద్రినాథ్ థామ్ యాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఇది విష్ణు నివాసమే కాదు.. ఇక్కడ విష్ణువుతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు. గర్భాలయంలో పద్మాసనంలో ధ్యాన ముద్రలో వెలసి ఉన్న శ్రీహరిని దర్శిస్తే మనసులో ఏది కోరుకున్నా కచ్చితంగా నెరవేరుతుందని నమ్ముతారు. బద్రినాథ్ ఆలయాన్ని సందర్శించే భక్తులపై విష్ణువు, లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతారు. అంతేకాదు గర్భాలయంలో బదరీ నారాయణుని చెంతన కుబేరుడు కొలువై ఉంటాడు. ఇక్కడ ఎర్రటి పట్టు వస్త్రంలో రూపాయి నాణేలు ఉంచి కుబేరుని చెంత ఉంచి పూజించి ఇంటికి తెచ్చుకుంటారు. ఇలా చేయడం వలన జన్మజన్మల దారిద్ర్యం తొలగి అష్టైశ్వర్యాలు సద్ధిస్తాయని సాక్షాత్తు నారాయణుడే వరమిచ్చాడు.

పూజోత్వాలుబద్రీనాథ్ ఆలయంలో రోజూ నాలుగు కాలాల్లో అర్చనలు, హారతులు జరుగుతాయి. తొలి ఏకాదశి, కృష్ణాష్టమి వంటి పర్వదినాలు ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు.జీవితంలో ఒక్కసారైనా తప్పకుండా దర్శించాల్సిన దివ్యధామం బదరీనాథ్! మనం కూడా బదరీనాథ్ క్షేత్రాన్ని

## తాళ్లపాకలో బ్రహ్మోత్సవ శోభ- అన్నమయ్యకు అక్షరాభ్యాసం చేసిన చెన్నకేశవ స్వామి ఆలయ విశేషాలు ఇవే!

ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా, రాజంపేటకు 8 కి.మీ దూరంలో ఉన్న తాళ్లపాకలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం కలదు. సుప్రసిద్ధ వాగ్గేయకారుడు తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలంగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. దాదాపు 32 వేల కీర్తనలు రచించిన అన్నమయ్య చెన్నకేశవ స్వామి భక్తుడు. అంతేకాదు అన్నమయ్య పూర్వీకులు సైతం ఈ స్వామి భక్తులే. అన్నమయ్యకు స్వామి వారు స్వయంగా అక్షరాభ్యాసం చేయించారని స్థానిక పురాణాలు చెబుతాయి. జులై 25, శనివారం నుంచి చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ఈ చరిత్ర గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఆలయ చరిత్ర**


తిరుపతికి దాదాపు 95 కి.మీ దూరంలో ఉన్న తాళ్లపాకలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో ఒకటిగా భాసిల్లుతోంది. ఈ దేవాలయం చారిత్రక ప్రసిద్ధి చెందినది. దేవాలయం వద్ద లభించిన శాసనాల ప్రకారం హైహవ వంశీయులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తుంది. ఈ దేవాలయంలో చెన్నకేశవ స్వామిని త్రేతాయుగంలో కార్తవీర్యార్జునుడు ప్రతిష్ఠించినట్లు స్థలపురాణం ద్వారా తెలుస్తోంది.


**ఉత్తర వాహినిగా చంద్రవంక**

ఈ ప్రాంతంలో చంద్రవంక నది తన గమన దిశను మార్చుకుని ఉత్తరంగా ప్రవహించడం వలన ఈ నది ఉత్తర వాహిని అయ్యింది. అందుచేతనే ఈ ఆలయం మహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధి పొందింది. శ్రీనాధుని పల్నాటి చరిత్రలో ఈ ఆలయం ప్రాధాన్యత గురించి వివరంగా వర్ణించి ఉంటుంది. శ్రీనాథుడు పల్నాటి వీరచరిత్రను ఈ ఆలయంలోనే రచించడం ప్రారంభించాడట. ఈ ఆలయంలో మంటప స్తంభాలు చోళ రాజుల కాలం నాటి శిల్పకళా శోభకు సాక్ష్యాలుగా నిలుస్తాయి.

**ఆలయ విశేషాలు**

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం ఆలయంలో కొలువై ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి నాలుగు చేతులలో శంఖు, చక్ర, గదా, అభయ హస్తాలతో భక్తులను అనుగ్రహిస్తున్నారు. అలాగే శ్రీకృష్ణుడు, సుదర్శన చక్రం, గోపాల





స్వామి, ఆంజనేయ స్వామి వారి ఉపాలయాలను కూడా దర్శించుకోవచ్చు. ద్రావిడ నిర్మాణ శైలిలో అద్భుతంగా నిర్మితమైన ఈ ఆలయంలో నల్లరాతితో చెక్కిన సుదర్శన చక్రం, దాని కింద ఉన్న నవనీత కృష్ణుడు అంటే వెన్న ముద్ద పట్టుకున్న కృష్ణుడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

**అబ్బురపరిచే శిల్పకళా నైపుణ్యం**

దాదాపు 13 వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ దేవాలయ ప్రధాన ద్వారం వద్ద ధ్వజస్తంభం దీనిపై స్వామి విగ్రహం చెక్క, కంచుతో చేయబడి ఉంది. దేవాలయ గాలిగోపురం ముందు ధ్వజస్తంభం ప్రక్కన బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారి కళ్యాణానికి వినియోగించే కళ్యాణ మండపం ఉంది. ప్రధాన దేవాలయం ముందు బలిపీఠం ఉంది. బలిపీఠానికి దక్షిణం వైపు కప్పక స్తంభం, ఉత్తరాన గిలకల బావి ఉన్నాయి. గర్భగుడి ముందు ఉన్న రంగ మండపంలో నాలుగు రాతి స్తంభాలు ఉన్నాయి. వాటిపై శ్రీ మధ్భాగవతము, శ్రీమన్నారాయణ అవతారం, శ్రీ మహాభారతం, శ్రీమద్ రామాయణ గాథలు అద్భుతంగా చెక్కబడి ఉన్నాయి.

**కప్పక స్థంభం**

ప్రధాన ఆలయానికి వెలుపల గరుడ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించు సమయంలో దాని పై భాగం కొంత విరిగింది. ఆ విరిగిన భాగాన్ని దేవాలయ ఆవరణ లోపన ధ్వజస్తంభం పక్కన ప్రతిష్ఠించారు. దీనిని కప్పక స్తంభంగా పిలుస్తారు. దీని చుట్టూ ప్రదక్షణలు చేస్తే కోరిన కోర్కెలు తీరతాయని భక్తుల విశ్వాసం.

**బ్రహ్మోత్సవాలు**

ప్రతి ఏటా ఆషాఢ మాసంలో తొలి ఏకాదశి నుంచి 9 రోజుల పాటు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ ఏడాది జూన్ 25 శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి.

**బ్రహ్మోత్సవాల షెడ్యూల్**

శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు జూలై 24న అంకురార్పణతో శ్రీకారం చుడతారు. జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు స్వామి, అమ్మవార్లు ప్రతిరోజూ వివిధ దివ్య వాహనాలపై మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శమిస్తారు. జూలై 30న సాయంత్రం 6 గంటలకు కల్యాణోత్సవం, ఆగస్టు 3న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరగనుంది.

**ఆధ్యాత్మిక అనుభూతి**

ప్రతిరోజూ వాహనసేవలు సందర్భంగా జరిగే భజనలు, కోలాటాలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తాయి. చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు మనం కూడా తరలి వెళ్దాం. ఆధ్యాత్మిక అనుభూతిని అందుకుందాం.

ఓం శ్రీ చెన్నకేశవ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు

## శ్రీకృష్ణుడికి ఒక్క నమస్కారం ఎంత విలువైందో తెలుసా? - రోజూ చేశారంటే ఎంతో ఫలం అంటున్న పండితులు!


ఆదివారం, జులై 26, 2026


దేవుడికి, గురువులకు, పెద్దలకు నమస్కారం చేస్తుంటాం. మనలో ఉన్న అహంకారాన్ని తగ్గింపజేసి, పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్ తెలిపారు. మన సంప్రదాయంలో నమస్కారానికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? అవి ఎన్ని రకాలు? రోజూ శ్రీకృష్ణుడికి నమస్కారం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.సంప్రదాయ గ్రంథాల ప్రకారం నమస్కారమునకు ఉన్న ప్రాధాన్యతను పరిశీలిస్తే, నమస్కారము అంటే 'నేను నీకంటే తక్కువ వాడిని, నేను నీకు దాసుడిని' అని అర్థం. మనలో ఉన్నటువంటి అహంకారాన్ని తగ్గింపచేసుకుని పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం. అందుకే ధర్మశాస్త్ర గ్రంథాలు ఏం చెబుతాయంటే, అనేక వేల అశ్వమేధ యాగాలు చేసిన తర్వాత అవభృథ స్నానం అని ఒక ప్రత్యేక స్నానమాచరిస్తారు. ఆ అవభృథ స్నానం అనేది కొన్ని కోట్ల జన్మల పాపాలన్నీ పటాపంచలు చేస్తుందట.

రోజూ శ్రీకృష్ణుడిని పూజిస్తే

అవభృథ స్నానం అనే ప్రత్యేక స్నానం ఎంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందో శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేస్తే అది అంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందని ప్రామాణిక గ్రంథాలన్నీ తెలియజేస్తున్నాయి. అందుకే, రోజూ తప్పకుండా శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేసుకుని మన కార్యక్రమాలను ప్రారంభించినట్లయితే అద్భుతమైన శుభ ఫలితాలను సిద్ధింపచేసుకోవచ్చంటున్నారు ఆధ్యాత్మికవేత్త మాచిరాజు. గురువులు, పెద్దలు, ఎవరు కనిపించినా సరే నమస్కరించడం ద్వారా విప్రయోజనాలు చేకూరతాయంటున్నారు.

నమస్కారం ఎన్ని రకాలంటే?

నమస్కారం అనేది 'కాయికం, వాచికం, మానసికం' అని మూడు రకాలుగా ఉంటుంది. కాయికం అంటే శరీరంతో చేసే నమస్కారం అని అర్థం. వాచకం అంటే మాటతో చేసే నమస్కారం. ఇక మానసికం అంటే మనసులో ఎదుటివారికి నమస్కారం చెప్పుకోవడం. వీటిల్లో ఏ నమస్కారమైన ఉత్తమ ప్రయోజనాలను కలిగింపజేస్తుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు.మన సంప్రదాయ గ్రంథాల్లో 'కాయికం' అనే నమస్కారాన్ని మళ్లీ నాలుగు రకాలుగా చెప్పారు. అవేంటంటే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం, పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం.



ఏకాంగ నమస్కారం అంటే ఏమిటంటే, ఎవరైనా పెద్దలు కానీ, గురువులు కానీ కనిపించినప్పుడు కేవలం శిరస్సు వంచి నమస్కారం చేయడం. ఇది కూడా ఉత్తమ ఫలితాలను కలిగింపజేస్తుందంటున్నారు.

త్రయాంగ నమస్కారం అంటే ఏమిటనగా, పెద్దలు, గురువులు కనిపించినప్పుడు శిరస్సు వంచి రెండు చేతులు శిరస్సు మీద ఉంచి చేసే నమస్కారం. అయితే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం కంటే పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం అద్భుతమైన శుభఫలితాలను కలిగింపజేస్తాయని చెబుతున్నారు.పంచాంగ నమస్కారం విషయానికొస్తే, శిరస్సు, రెండు చేతులు, రెండు భుజాలు మోకాళ్ల మీద ఉంచి మోకాళ్ల మీద చేసే నమస్కారంను 'పంచాంగ నమస్కారం' అనే పేరుతో పిలుస్తారు."పూజ" చేసేటప్పుడు నేల మీద కూర్చోకూడదంటారు ఎందుకు? - మరి ఎలా చేస్తే మంచి ఫలితాలు?సాష్టాంగ నమస్కారం అంటే ఏమిటంటే, రెండు చేతులు, రెండు భుజాలు, శిరస్సు, గడ్డం, రెండు చెవులు వీటన్నింటిని కూడా నేల మీద ఉంచి మోకరిల్లి చేసే నమస్కారాన్ని "సాష్టాంగ నమస్కారం" అంటారు. అన్ని నమస్కారాల కంటే ఇది చాలా శక్తివంతమైనది, గొప్పదిగా చెబుతారు.


శరీరంలో ఉన్నటువంటి ఎనిమిది అవయవాలతో చేసే నమస్కారం అని అర్థం. పెద్ద పెద్ద గురువులకు, దైవానికి సాష్టాంగ నమస్కారం చేస్తే ఫలితం అనేది చాలా అద్భుతంగా ఉంటుంది. అయితే, పురుషులు మాత్రమే సాష్టాంగ నమస్కారం చేయాలి. స్త్రీలు ఈ నమస్కారం చేయరాదు. మహిళలు పంచాంగ నమస్కారం మాత్రమే చేయాలి.

ఎటువంటి నమస్కారం చేయటానికి వీలుకానీ పక్షంలో అంజలి బంధం చూపించాలని చెబుతున్నారు జ్యోతిష్యులు మాచి రాజు. దేవాలయానికి వెళ్లినప్పుడు అక్కడ భగవంతుడే గొప్పవాడు. అందుకే, దేవాలయంలో పెద్ద పెద్ద గురువులు, పీఠాధిపతులు దేవాలయంలో కనిపించినప్పటికీ అక్కడ వారికి సాష్టాంగ నమస్కారం చేయకూడదు.దేవాలయం దాటి బయటకు వచ్చాకే వారికి సాష్టాంగ నమస్కారం చేయాలి. అటువంటప్పుడు దైవస్వరూపమైనవారు, పీఠాధిపతులు, గురువులు, యతులు దేవాలయంలో కనిపించినప్పుడు వాళ్లకి అంజలి బంధం చూపించాలి.

అంజలి బంధం అంటే ఏమిటంటే, అరచేతులను పూర్తిగా మూసి ఉంచకుండా కొద్దిగా ఓపెన్ చేసి ఉంటే దాన్ని అంజలి బంధం అంటారు. అలా అంజలి బంధంతో గురువులకు నమస్కార భావన చూపించినట్లయితే నీ పట్ల నేను దాసుడిగా ఉన్నాననే అర్థం వస్తుంది.

అలాగే, ఎప్పుడైనా సరే గురువుల పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు లేదా పెద్ద పెద్ద వారి పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు మన కుడి చేయి వారి కుడి పాదం మీద, ఎడమ చేయి ఎడమ పాదం మీద ఉండాలి. అలా ఉంచేటప్పుడు కూడా కుడి చేయి పైన ఉండాలి. ఎడమ చేయి కింద ఉండాలి. ఆవిధంగా చేతులను ఉంచి నమస్కారం చేసినట్లయితే దాని వల్ల గురువుల సంపూర్ణమైన అనుగ్రహం కలుగుతుంది. గురు బలాన్ని పెంపొందింపచేసుకోవచ్చంటున్నారు . ఇలా మీరూ నమస్కారంలో ఉన్న ప్రత్యేక విధివిధానాలు పాటిస్తూ నమస్కార భావనతో మెలగండి. అంతటా ఉన్నటువంటి భగవంతుడి

## ఒత్తిడి వల్ల శరీరం విశ్రాంతి కోల్పోతుందా? - నాడీ వ్యవస్థను ప్రశాంతపరిచే మార్గాలు ఇవేనట!



ఒత్తిడి తీవ్రమైతే నాడీ వ్యవస్థ అతిగా స్పందిస్తుంది. దీంతో మనసు ఉద్రిక్తంగా మారుతుంది. శరీరం విశ్రాంతిని కోల్పోతుంది. ఈ క్రమంలో నాడుల స్పందనను నెమ్మదింపజేయడానికి ఎన్నో పరిష్కారాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.

ఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, ఆందోళన తరచూ శరీరంలో మొదలవుతుంది కానీ, మనసులో కాదు. ఇది నాడీ వ్యవస్థను శాంతపరచడం ద్వారా జరుగుతుంది. కాబట్టి, మన ఆలోచనల్ని దానిపై మళ్లించడం, శ్వాసను గమనించాలి. అలాగే, నేలపై మన పాదాలను అనుభూతి చెందడం, చుట్టూ ఉన్న పరిసరాలపై శ్రద్ధ పెట్టాలి. ఇది మిమ్మల్ని ఆలోచనల నుంచి బయటకు తీసుకువచ్చి, వర్తమానంలోకి తీసుకురావడానికి సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా, ఒత్తిడి తగ్గుతుందంటున్నారు.మానసిక స్థితిని అర్థం చేసుకోవడం : నాడీ వ్యవస్థ ఎప్పుడు ఉత్తేజితమవుతుందో మొట్టమొదట గుర్తించాలి. 'ఇప్పుడు నా శరీరంలో ఏం జరుగుతోంది? నేను కోపంగా, అశాంతితో లేదా ఆందోళనగా ఉన్నానా? అని మనల్ని మనం ఆత్మావలోకనం చేసుకోవాలి. ఇలా చేస్తే ప్రతిచర్య, ప్రతిస్పందన మధ్య ఓ విరామాన్ని సృష్టించి ఒత్తిడిని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు

"ప్రెగ్నెన్సీ"లో నిద్ర పట్టడం లేదా? - ఇలా చేస్తే మంచిదట!వేగాన్ని తగ్గించుకోవడం : ఒత్తిడి, ఆందోళన అత్యవసరాన్ని సృష్టిస్తాయి. ప్రతి పని ముఖ్యమైనదిగా అనిపిస్తుందట. మన నాడీ వ్యవస్థ వేగానికి ప్రతిస్పందిస్తుంది. కాబట్టి, కదలికలు, మాటలు, శ్వాసను నెమ్మదిగా చేయడం ద్వారా మనం సురక్షితంగా ఉన్నామని శరీరానికి సంకేతం పంపొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.మనం తరచూ ఒత్తిడి, ఆందోళనకు గురైనట్లు లేదా విశ్రాంతి లేనట్లుగా కనిపిస్తే, ఈ స్థితిలో ఎక్కువ సేపు గడిపామని దానర్థం. ఇలాంటప్పుడు ఒత్తిడి, ఆందోళన ఎక్కడ మొదలైందో ఆలోచించాలి. నాడీవ్యవస్థ స్తంభించడానికి కారణాలను తెలుసుకోవాలి. నాడీవ్యవస్థను నియంత్రించుకోవాలి. అంటే, మన శరీరం ప్రశాంతంగా ఉండటానికి తగినంత సురక్షితంగా భావించేలా సహాయపడాలి. - ఒవెన్ ఓ కెన్, బ్రిటన్?కు చెందిన సుప్రసిద్ధ మనోవైద్య నిపుణుడు

అంతర్గత సంఘర్షణకు చెక్ : ఒత్తిడి భావనను ప్రతిఘఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, టించడానికి బదులుగా దాన్ని అనుమతించాలట. మన భావాలతో పోరాడినప్పుడు మరో పొర ఉద్రిక్తతను జోడించినట్లు లెక్క. ఆందోళనకు అడ్డుపడకుండా ఉండే అది అంతర్గత సంఘర్షణను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాడీ వ్యవస్థ కుదుటపడటానికి సహాయపడుతుందని అంటున్నారు.

బ్రేక్ తీసుకోవడం : ఒత్తిడి వలయంను ముందుగానే నిలువరించాలట. మనం తీసుకునే చిన్న బ్రేక్ కూడా ఈ వలయం తీవ్రం కాకుండా ఆపగలదు. ఈ క్రమంలో ఒత్తిడి సంకేతాలను ఎంత ముందుగా గమనిస్తే, స్పందన అంత సువుతుందని నిపుణులు సూచిస్తున్నారు.రోజువారీ అలవాట్లలో మార్పులు : రోజులో సురక్షితమైన క్షణాలను సృష్టించుకోండి. మన నాడీవ్యవస్థ నిరంతరం సంకేతాల కోసం వెతుకుతూ ఉంటుంది. ఏ విధమైన ఆటంకాలు లేకుండా కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం, కొద్దిసేపు నడవడం, నిరంతర సమాచార ప్రసారానికి దూరంగా ఉండటం క్రమం తప్పకుండా చేసినప్పుడు, చిన్న విరామాలు కూడా ఆందోళన నుంచి ఉపశమనానికి తోడ్పడతాయని నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఒత్తిడిలో ఓ సాధారణ ధోరణ ఏమిటంటే, మనం అనుకున్న రీతిలో దాన్ని పరిష్కరించాలనుకోవడం. కానీ ఇది తరచుగా మరింత ఒత్తిడిని సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. ఆందోళన అనేది మానవ సహజమని, దాన్ని పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

శరీరం సహజ ప్రతిస్పందన : ముప్పును పసిఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, గట్టినపుడు శరీరం సహజంగానే పోరాటమైనా చేస్తుంది లేదా పలాయన మార్గాన్ని ఎంచుకుంటుంది. ఆ సమయంలో వేగవంతమైన శ్వాస, కండరాలు బిగువుగా మారడం, గుండె వేగంగా కొట్టుకోవడం, అప్రమత్తం కావడం లాంటివి ఉండొచ్చంటున్నారు నిపుణులు. ఇవన్నీ మనల్ని మనం రక్షించుకోవడానికి ఉద్దేశించినవట. కానీ, మన నాడీ వ్యవస్థ వాస్తవ ప్రమాదానికి, ఆందోళనకరమైన ఆలోచనలకు మధ్య తేడాను ఎల్లప్పుడూ గుర్తించదు. కాబట్టి, రోజువారీ ఒత్తిడి కూడా పోరాటం లేదా పలాయనం ప్రతిస్పందనను ప్రేరేపించొచ్చట. మనం పోరాటం లేదా పలాయన స్థితిలో చిక్కుకుపోయినట్లు భావిస్తే, దాని నుంచి బలవంతంగా బయటకు రావడం లక్ష్యం కాకూడదని నిపుణులు చెబుతున్నారు. దానికి బదులుగా, శరీరానికి సున్నితంగా భద్రతా సంకేతాలు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.


## కీసర సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత



**మేడ్చల్ :** కీసర సర్కిల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలపై మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఉక్కుపాదం మోపారు. శనివారం టీపీఎస్ మేఘన ఆధ్వర్యంలో యాద్రాల్, షామీ ర్‌పేట్, దేవరయాంజల్, కీసర వార్డుల్లో జేసీ బీల సహాయంతో పలు అక్రమ నిర్మాణాలు, రోడ్డు ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి. రామలింగం మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు అనుమతులతోనే నిర్మాణాలు చేపట్టి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ మేఘన, టౌన్ ప్లానింగ్ జూనియర్ అసిస్టెంట్ విక్రమ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడి గా విట్యాల నర్సింహా

- నియామక పత్రం అందజేసిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్
- జిల్లాలో ఎస్సీ మోర్చ ను బలోపేతం దిశగా కృషి చేయండి "ఎంకనోళ్ళా వెంకటేష్



**షాద్ నగర్ జులై 25:** రంగారెడ్డి జిల్లా రూరల్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు గా షాద్ నగర్ నియోజ కవర్గానికి చెందిన విట్యాలా నర్సింహా ఎన్నికైన సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ చేతుల మీదుగా నియామాక పత్రం అందజేశారు ఈ సందర్భంగా అభిన ందనలు తెలియజేసిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్ మరియు బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు,శివ శంకర్, పవన్, ధరంపాల్ ఎంకనోళ్ల వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామానికి చెందిన విట్యాల నర్సింహా రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతూ జిల్లా లో ఎస్సీ మోర్చా ను బలోపేతం చేస్తూ బీజేపీ పార్టీ కి బలం చేకూర్చాలని తెలిపారు జిల్లా లోని అన్ని మండలాల్లో బీజేపీ ఎస్సీ మోర్చా కమిటీలు పూర్తి స్థాయి లో వేస్తూ,, గ్రామాలలో ఎస్సిలను సంఘాటీతం చేస్తూ, బీజేపీ పార్టీ కి అనుసంధానం చేయాలని జిల్లా అధ్యక్షులు గా కిందస్తాయి నాయకుల కి అందరికి అందుబాటులో వుండాలని జిల్లా కి మంచి బీజేపీ పార్టీ లో మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారువిట్యాల నర్సింహా ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ పార్టీ నాపైన నమ్మకంతో ఇచ్చిన ఈ యొక్క బాధ్యతను శిరసా వహిస్తూ పూర్తి స్థాయి లో రంగారెడ్డి జిల్లా లో బీజేపీ ఎస్సీ మోర్చా ను బలోపేతం చేస్తాస్తానని, అందరికి అందుబాటులో ఉంటూ పార్టీ ప్రతిష్ట కు కృషి చేస్తూ ప్రతి గ్రామంలో ఎస్సీ లను బీజేపీ పార్టీ కి అనుసంధానం చేస్తూ పార్టీ బలోపేతం కి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని తనకి ఇచ్చిన కర్తవ్యాని కి న్యాయం చేస్తానని తెలిపారు.

## హేమాద్రిలో తొలి ఏకాదశి మహోత్సవం



- వేలాది మంది భక్తుల స్వామివారి దర్శనం
- గోవింద గోవింద నామస్మరణతో మారుమోగిన వెంకులోని గుట్ట

**కీసర:** కీసర మండలం రాంపల్లి దయారా లోని హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి మహోత్సవం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా విశేష అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దివ్య తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణం అంతా "గోవింద... గోవింద..." నామస్మరణతో మారుమోగి భక్తి పారవశ్యంతో కళకళలాడింది. తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామివారి అనుగ్రహం సమస్త భక్తులపై ప్రసరించి, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు, ధనధాన్య సమృద్ధి, సర్వమంగళాలు కలగాలని ఆలయ ట్రస్ట్ ఆకాంక్షించింది. స్వామివారి సేవలో ప్రముఖులు పాల్గొన్నారు.
మహోత్సవాన్ని విజయవంతం చేసిన భక్తులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది, పోలీసు శాఖ, మీడయా ప్రతినిధులు, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డితో పాటు ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఫిట్నెస్ లేని బస్సులు నడిపి విద్యార్థుల చావుకు కారణమైతున్న అభ్యాస్ విద్యాపీఠం

- ప్రైవేటు స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి బుద్ధుల జంగయ్య



**షాద్ నగర్ జులై25:** జిల్లేడు చౌదరిగుడా మండల కేంద్రంలో అభ్యాస్ విద్యాపీఠం ప్రైవేటు స్కూల్ యజమాన్య నిర్లక్ష్యం వల్ల ఎల్కేజీ విద్యార్థి దుర్మరణం పాలయిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జిల్లేడు చౌదరిగుడా మండల ఇన్చార్జి బుద్ధుల జంగయ్య సిపిఐ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ మండల సహాయ కార్యదర్శి బాలరాజ్ యాదవ్ తో కలిసి ఆయన ప్రెస్ నోట్ విడుదల చేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి ముబడిగా ప్రైవేటు స్కూళ్లకు పర్మిషన్ ఇవ్వడం ఆర్టీవో అధికారులు ఫిట్నెస్ లేని బస్సులకు పర్మిషన్ ఇవ్వడం మూలంగా ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు ప్రభుత్వ స్కూల్లో కనీస వస్తువులు లేవు కొన్ని స్కూల్స్ శితీల అవస్థకు చేరిన పట్టించుకునే నాధుడు లేడు ఆ మూలంగానే పిల్లల తల్లిదండ్రులు ప్రైవేటు స్కూల్స్ వైపు మొగ్గుచూపుతున్నారని ఆ కారణంగా ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన తెలియజేశారు ప్రభుత్వ స్కూల్లలో కనీస వసతులుండి సరిపడా టీచర్స్ ఉండి ఉంటే ఆ ప్రభుత్వ బడిలోనే పిల్లలు చదువుకునేవారని అలాంటి వసతులు లేకనే సుదూర ప్రాంతాలలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు వేలాది రూపాయల భారాన్ని మోస్తూ పంపించడం జరుగుతుంది చదివించడం జరుగుతుందని దీనికి కారణం పాలక ప్రభుత్వాలు కాదా అని ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు చిత్తశుద్ధి లేని ప్రభుత్వాల వల్లనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వెంటనే అభ్యాస్ ప్రైవేటు స్కూల్ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్నందుకు ఆ బస్సులన్నిటిని కూడా ఆర్టీవో బ్రేక్ ఇన్స్పెక్టర్ చెకప్ చేసి వాటిని సీజ్ చేయాలని ఆయన అధికారులను కోరారు. నిర్లక్ష్యానికి ఒక పసి ప్రాణం బలి అయింది మరో పసి ప్రాణం బలి కాకముందే ప్రైవేటు స్కూల్ అన్నింటి పై ప్రభుత్వపరంగా ఎంక్వయిరీ చేసి పర్మిషన్ లేని స్కూల్స్ ను గుర్తింపు రద్దు చేయడంతో పాటు పీక్నెస్ లేని బస్సులను అన్నిటిని కూడా సీజ్ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు లేని ఎడల సిపిఐ ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## నకిలీ నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం

- హైదరాబాదులో 6 క్రిమినల్ కేసులు నమోదు..
- వాహనాల స్వాధీనం.. హెచ్ఎస్ ఆర్పి తప్పనిసరి




ORIGINAL VEHICLE No.TG09B0808 (BMW-SPORT)




FAKE VEHCILE No.TG09B0808 (HONDA-ACTIVA) ACTUAL VEHICLE No.TG09B0308

**హైదరాబాద్ :** నగరంలో నకిలీ, మార్పులు చేసిన లేదా అనధికారిక రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు ఉపయోగిస్తున్న వాహనాలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఇటీవల పౌరుల నుంచి ఫిర్యాదులు పెరగడంతో ఈ ప్రత్యేక అమలు చర్యలను మరింత ముమ్మరం చేశారు. గత వారం రోజుల వ్యవధిలో నకిలీ లేదా తారుమారు చేసిన నంబర్ ప్లేట్లతో వాహనాలను నడుపుతున్న వ్యక్తులపై మొత్తం 6 క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ నిబంధనల నుంచి తప్పించుకోవడం, వాహనాల అసలు గుర్తింపును దాచిపెట్టడం వంటి ఉద్దేశాలతో ఈ నంబర్ ప్లేట్లు ఉపయోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ చర్యల్లో భాగంగా పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.
ఈ కేసులు జూబ్లీహిల్స్, మలక్‌పేట్, బేగంబజార్, అబిడ్స్, కాచిగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదయ్యాయి.

**హెచ్ఎస్ఆర్ పి నంబర్ ప్లేట్లు తప్పనిసరి**

ప్రభుత్వం ఆమోదించిన హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు మాత్రమే చట్టబద్ధమైనవని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. నంబర్ ప్లేట్లలో అక్షరాలు, అంకెలను మార్చడం, స్టిక్కర్లు అంటించడం, అంకెలను దాచిపెట్టడం లేదా అనధికారిక డిజైన్‌లను ఉపయోగించడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు.

**జీరో టాలరెన్స్ విధానం**

నకిలీ లేదా తారుమారు చేసిన నంబర్ ప్లేట్ల వినియోగంపై జీరో టాలరెన్స్ పాలసీ అమలు చేస్తున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే క్రిమినల్ కేసులతో పాటు వాహనాలను తక్షణమే స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు.
వాహన యజమానులు తప్పనిసరిగా చట్టబద్ధమైన హెచ్ఎస్ఆర్ పి నంబర్ ప్లేట్లను ఉపయోగించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, చట్టబద్ధమైన రహదారి వినియోగం కోసం ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నగరవ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. జోయెల్ డేవిస్, ఐపీఎస్ తెలిపారు.

## నవోదయ 6వ తరగతి ప్రవేశాలకు జూలై 31 వరకు దరఖాస్తులు

- నవంబర్ 28న ప్రవేశ పరీక్ష గ్రామీణ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఉచిత విద్యా అవకాశం



**కీసర :** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని జవహర్ నవోదయ విద్యా లయంలో 2027--28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తుల గడువు జూలై 31, 2026 వరకు ఉందని ప్రధానాచార్యులు కె. మాధవరావు తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ప్రవేశాలకు అర్హులని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ఎలాంటి దరఖాస్తు రుసుము లేదని స్పష్టం చేశారు. మొత్తం 40 సీట్లు అందుబ ాటులో ఉండగా, కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వేషన్లు అమలు చేస్తామని వెల్లడించారు. ప్రవేశ పరీక్షను నవంబర్ 28న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నవోదయ విద్యాలయంలో 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉచిత నాణ్యమైన విద్య, వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, ఇతర సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అందించ బడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అరుదైన అవకాశాన్ని సద్విని యోగం చేసుకో వాలని ప్రధానాచార్యులు కె. మాధవరావు తల్లిదండ్రులు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

## గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరంలో అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవము

**ఖమ్మం :** ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డిసాయి మందిరం 16వ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా శనివారం ఐదవ రోజు శ్రీ సాయినాధునికి తేనె, నెయ్యితో అభిషేకం, తులసి దళములతో అర్చన తొలి ఏకాదశి పర్వదినము సందర్భముగా శ్రీ అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవము, జ్ఞాన సరస్వతి పుట్టపర్తి చాగంటి వెంపల అన్నాజి సాయిరాం చే (పుట్టపర్తి) ఆధ్యాత్మిక ప్రవచనములు జరిగాయి. ఈ కార్యక్రమంలో వేములపల్లి వెంకటేశ్వరరావు దంపతులు, అర్వపల్లి నిరంజన్ దంపతులు, పొట్టి ప్రసాద్ దంపతులు, కురవేళ్ల జగన్ దంపతులు, కొల్లిపర రాము దంపతులు, గుండా ప్రణీత్ దంపతులు, వేల్పూరి సత్యనారాయణ దంపతులు, కాకరపర్తి సూర్యనారాయణ, డాక్టర్ వేములపల్లి నరేష్ దంపతులు, వేము లపల్లి శ్రీనివాసరావు దంపతులు, గన్నవరపు నాగేశ్వరరావు దంపతులు, భువనగిరి ఉమేష్, శ్రీలమ్ హనుమంతరావు, నోముల శ్రీనివాస్, నూనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి సుమారు 1500 మంది భక్తులు హాజరై శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీనివాసుని కళ్యాణ వైభోగాని తిలకించారు.



## బోరుకు చేయూత ఇచ్చిన కొండపల్లి



- ఘనంగా కొండపల్లి శ్రీనివాస రావు పుట్టిన రోజు వేడుకలు

**ఖమ్మం/కల్లూరు :** కల్లూరు మండలం పరిధిలో ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయితీ లో పేరువంచ మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస రావు (వాసు) పుట్టిన రోజు సందర్భంగా, శనివారం ముగ్గు వెంకటాపురం లో గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన గల ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద, అలాగే ఆర్ అండ్ బి రోడ్డు వద్ద గల రామాలయం లో బోర్లు వెయ్యడం జరిగింది. ఈ రెండు బోర్లు కలిపి సుమారుగా లక్ష ఇరవై వేల రూపాయిల సొంత ఖర్చుల తో వాసు హ్యాండ్ బోర్లు వేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముగ్గు వెంకటాపురం సర్పంచ్ బేబీ స్వరాజ్యలక్ష్మి, సీనియర్ నాయకులు కొండపల్లి రాధాకృష్ణ, నానాజీ, నడికోప్పు నరసింహారావు,బియంగల సురేష్, తాళ్ళూరి సుమన్, మెరుగు వీరబద్రరావు, మెరుగు నరసింహారావు, గుండపనేని నరేష్, పాశం ఉపెంద్ర, పాశం గోపి, గ్రామ పెద్దలు కొండపల్లి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో రూ.4.11 కోట్ల గృహ రుణాల మోసం..

- 8 మంది అరెస్ట్

**మేడ్చల్-మల్కాజిగిరి, :** నకిలీ స్థిరాస్తి పత్రాలను సృష్టించి వివిధ బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలను మోసం చేసి రూ.4.11 కోట్ల విలువైన గృహ రుణాలు పొందిన మోసాన్ని కీసర పోలీసులు ఛేదించారు. ఈ కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితుల వద్ద నుంచి నకిలీ ఆస్తి పత్రాలు, మొబైల్ ఫోన్లు, బ్యాంకు రికార్డులు తదితర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా నకిలీ డాక్యుమెంట్లతో బ్యాంకులను నమ్మబలికి భారీ మొత్తంలో రుణాలు పొందినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.
ఈ మోసానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్న పోలీసులు, కేసులో పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారంలో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్నామని, అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.



# వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా :**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లోని రెబ్బెన మండలంలోని గంగాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తొలి ఏకాదశి పురస్కరించుకొని ఆలయ పూజారి నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి విగ్రహాలను సుందరంగా అలంకరించి విశేష అర్చనలు నైవేద్యాలు సమర్పించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# డాక్టర్ కిషోర్ కుమార్ కు ఘన సన్మానం

**హైదరాబాద్, :**
ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కిషోర్ కుమార్ స్థానిక ప్రముఖులు సభ్యులు సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కులను పరిరక్షించడంలో మానవ హక్కుల కమిషన్ పాత్ర అత్యంత కీలకమైనదని వివరించారు. బాధితులకు న్యాయం అందించడం హక్కుల పట్ల ప్రజలలో అవగాహన పెంపొందించడం కమిషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని విస్తృతంగా తెలియజేశారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు సభ్యులు, కొండా వెంకటేష్, సల్లా సతీష్ కుమార్, గిరి మహారాజ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు తలారి తరుణ్ కుమార్, రాంబాబు, డప్పు నరసింహారావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మానవ హక్కుల పరిరక్షణకు తమ వంతు సహాయం అందిస్తామని సంస్థ సూచనలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.



# విద్యార్థి సంఘాల పోరాటాల ఫలితమే విద్యాశాఖ మంత్రి రాజీనామా

**- ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి హకీమ్ నవీద్**




**హనుమకొండ, :** గత నెల రోజులుగా దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ తో పాటు దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థి యువజన పోరాటాలతో నీట్ పేపర్ లీకేజి,అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్,గత పన్నెండ్లుగా దేశంలో బిజెపి నరేంద్ర మోడీ అమిత్ షా లు అవలంబించిన ఫాసిస్టు విధానాలకు పెద్ద దెబ్బ అని ఏ ఐ ఎఫ్ డి ఎస్, ఏ ఐ ఎస్ బి, పి డి ఎస్ యు, ఏ ఐ డి ఎస్ ఓ, హన్మకొండ జిల్లా కమిటీలు స్పష్టం చేస్తుందని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఫస్ట్ గేట్ వద్ద స్వీట్ పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఏ ఐ ఎస్ బి రాష్ట్ర కార్యదర్శి ,హకీమ్ నవీద్, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్ ఏ ఐ డి ఎస్ ఓ జిల్లా కార్యదర్శి కె వెంకటేష్ లు మాట్లాడుతూ.. విద్యార్థి యువజనలు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన ఆందోళనతో పాటు దేశ వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలనే డిమాండ్ తో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల విజయమని జన్ జి కి విప్లవ జేజేలు తెలియజేస్తున్నామని అన్నారు. గత నెల రోజులుగా పర్యావరణ వేత్త సోనం వాంగ్ చుక్ చేపట్టిన న్యాయమైన దీక్ష,ఆందోళన పోరాట కార్యక్రమం, కాక్రోచ్ జనతా పార్టీ నేత అభిజిత్ దీప్కే ఆయన బృందం మరియు వామ పక్ష విద్యార్థి యువజన సంఘాలు రాజిలేని ఉద్యమం పెద్ద దిక్సూచి గా నిలుస్తుందని అన్నారు. విద్యా శాఖ మంత్రి రాజినామా తోనే సమస్య పరిష్కారం కాదు అని, నీట్ పేపర్ లీకేజీ తో మరణించిన 21 మంది విద్యార్థి కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి అని, పోరాటం లో పెట్టిన అన్ని కేసులు ఎత్తివేయాలని, ప్రజా ఉద్యమాలపై నల్ల చట్టాలను ఉపయోగించకుండా నల్ల చట్టాలను ఎత్తి వేయాలని, ఈ రాజీలేని ఉద్యమంలో పోరాటం లో మిలిటెంట్ గా పోరాడిన యువతపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, దేశ విద్యారంగ దశ దిశకు దిత్యూబ్ గా నిలిచే ఈ పోరాటానికి అలాగే పోరాటాన్ని బలపరిచిన ప్రజలకు ప్రజాతంత్ర వాదులకు మరియు సమరశీల పాత్ర నిర్వహించిన ప్రతి ఒక్కరికీ వామపక్ష విద్యార్థి సంఘాల కమిటీ లు ధన్యవాదాలు తెలియచేస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మధు, అనిల్, సద్దాం హుస్సేన్, తాజ్ ఉద్దీన్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు దారి మళ్లించేందుకే మత విభజన రాజకీయాలు

**- మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలి**
**- రాజకీయ విద్యా విభాగం రాష్ట్ర నాయకులు బోడపట్ల రవీందర్**

**భద్రాద్రి కొత్తగూడెం:**
ప్రజా సమస్యలను దారి మళ్ళించేందుకు మత రాజకీయాలు తీసుకొస్తున్నారని మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర రాజకీయ విద్యా విభాగం నాయకులు బోడపట్ల రవీందర్ పిలుపునిచ్చారు.
స్థానిక మంచికంటి హాల్ లో రెండు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులు భాగంగా జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ప్రిన్సిపల్ గా వ్యవహరించగా మతోన్మాద కార్పొరేట్ రాజకీయాలు అనే అంశంపై క్లాసును శనివారం బోడపట్ల రవీందర్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మత విభజన రాజకీయాలు పెరిగి ప్రజలను ఉన్మాదం వైపు తీసుకెళ్తున్నారని విమర్శించారు. ప్రజలు రోజువారి సమస్యలను పక్కదారి పట్టించి మతం అనే సెంటిమెంటు అంశాన్ని ముందుకు తీసుకువచ్చి విద్వేష రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచుతూ ప్రజలపై భారాన్ని మోపి దేశం కోసం ధర్మం కోసం భరించాలంటూ నీతి సూక్తులు వల్లిస్తున్నారని ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ప్రజా సమస్యలకు మార్గాలు చూపించాల్సింది పోయి ప్రవచనాలు చెప్పడం సహేతుకం కాదని విమర్శించారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధం ఫలితంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగినప్పటికీ అమెరికాతో అంట కాగుతున్న మోడీ కనీసం యుద్ధం ఆపమని కూడా అడగలేదని విమర్శించారు. అమెరికా ప్రయోజనాలకు భారతదేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందంలో అమెరికా ప్రయోజనాలు నెరవేర్చేందుకే ప్రయత్నాలు జరుగుతున్నాయని అమెరికాకు జూనియర్ భాగస్వామిగా భారతదేశాన్ని తయారు చేయడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా నిమగ్నం అయిపోయిందని ఆరోపించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతున్న సందర్భంలో నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గాలు చెప్పాల్సిన పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వలన యువకులు ఉద్యమాల్లోకి వచ్చారని అన్నారు. విద్యార్థులు యువకులు చేస్తున్న పోరాటాలను కూడా పక్కదో పట్టించే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వ హయాంలో భారత రాజ్యాంగంలో పేర్కొన్న లౌకిక ప్రజాస్వామ్యం ఫెడరల్ స్ఫూర్తి సామాజిక న్యాయం వంటి అంశాలపై దాడి జరుగుతోందని భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి తీసుకొచ్చేందుకు బిజెపి దాని వెనుకున్న ఆర్ఎస్ఎస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని లౌకిక విలువలను కాపాడుకోవడానికి మతసామరస్యాన్ని పెంపొందించడానికి కమ్యూనిస్టులు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలపై పడుతున్న బారాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజా పోరాటాల ద్వారానే మత విభజన రాజకీయాలకు చరమగీతం పాడొచ్చని అందుకు కమ్యూనిస్టులు తీవ్రమైన కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ టౌన్ కమిటీ సభ్యులు విజయగిరి శ్రీనివాస్ ఆవుల శ్రీరాములు అన్నవరపు ఇం దిరా నాయకులు కేహెచ్ ప్రసాద్ ఎంఎస్ ప్రకాష్ ఎం.వి నర సయ్య కే.సమ్మయ్య గడల నరసింహారావు రాజారావు ఎం.శ్రీను పులిపాక వెంకటేశ్వర్లు వై.వెంకటేశ్వరరావు పద్మ రజిత వాణి బాలకృష్ణ రాములు రఘు నాగదుర్గ జ్యోతి ముతేష్ పాల్గొన్నారు.




# పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి

**- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యునికి వినతి.**

**మహబూబాబాద్ జిల్లా, :**
తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సంఘాల ఐకాస రాష్ట్ర నాయకులు డాక్టర్ కుమార్ నాయక్ & బాలాజీ చౌహాన్ వారిద్దరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 1195,1190,1187, లను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ జీవోలు అమలైతే రాష్ట్రంలోని సుమారు 4,500 మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు నాలుగున్నర సంవత్సరాల 30% పీ.ఆర్.సీ బకాయిలు అందడంతో పాటు, ఇప్పటివరకు 30% పీ.ఆర్.సీ ప్రయోజనం పొందని ఉద్యోగులందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ అంశంపై ఉద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, కోర్టు జీవోలను అమలు చేయాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంతో ధిక్కార పిటిషన్లు కూడా దాఖలయ్యాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కోర్టు ఆదేశాలను గౌరవించి 3 జీవోలను అమలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ సానుకూలంగా పరిశీలించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిజియోథెరపీ డిపార్ట్మెంట్ ఆవశ్యకత చాలా అవసరమనిసమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్యాలియేటివ్ కేర్‌లో విధులు నిర్వహిస్తున్న సుమారు 60 మంది ఆయాలకు గత 10 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తమ పిల్లల విద్యా ఫీజులు, ఇంటి కిరాయి, రవాణా చార్జీలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొన్నదని ప్యాలియేటివ్ కేర్ ఆయాలు తక్షణమే 10 నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఫిజియోథెరపిస్టుల యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక ఫిజియోథెరపీ విభాగాలను ఏర్పాటు చేసి, ఖాళీగా ఉన్న ఫిజియోథెరపిస్టుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు...అలాగే జాతీయ అలైడ్ మరియు హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ చట్టం--2021ప్రకారం ప్రతి రాష్ట్రంలో స్టేట్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషనల్స్ కౌన్సిల్ ఏర్పాటు చేయడం తప్పనిసరి అయినప్పటికీ, తెలంగాణలో ఇప్పటివరకు కౌన్సిల్‌ను ఏర్పాటు చేయకపోవడంతో పాటు ఛైర్మన్‌ను కూడా నియమించలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి, అలైడ్ హెల్త్‌కేర్ వృత్తి నిపుణుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూక్యా రాజేశ్వరి, ధరావత్ లక్ష్మీ, సంధ్య మరియు పాల్గొన్నారు.



# విద్యార్థుల పోరాట ఫలితమే కేంద్ర మంత్రి రాజీనామా

**కాకతీయ యూనివర్సిటీ, :**
నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి కారణమైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని గత నెల రోజుల నుంచి దేశవ్యాప్తంగా, ఢిల్లీలో ఆందోళన చేస్తున్న విద్యార్థుల పోరాట ఫలితంగానే కేంద్ర మంత్రి రాజీనామా విద్యార్థుల పోరాట ఫలితమేననీ కేయూ రీసెర్చ్ స్కాలర్ జేఏసీ నాయకుడు డి.తిరుపతి అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల పోరాటాన్ని అణిచివేయాలని చూసిందని, కానీ అదే స్థాయిలో విద్యార్థులు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారని, ఢిల్లీలో పోలీసులచే తీవ్ర లాటి చార్జి చేసిన విద్యార్థులు వెనక్కి తగ్గలేదని, దేశవ్యాప్తంగా విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రజా మద్దతు లభించిందని, విద్యార్థి, ప్రజా పోరాటాల ఫలితంగానే, కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు చర్చలకు ఆహ్వానించిందని, విద్యార్థుల పోరాటంపై ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన, తప్పుడు ప్రచారాలు చేసిన వాటిని ఎదుర్కొని ఢిల్లీలో నిలబడి పోరాటం చేసిన విద్యార్థుల పోరాట స్ఫూర్తి ఆదర్శనీయమని, అదే స్ఫూర్తితో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల కోసం ఉద్యమించాలని, పిలుపునిచ్చారు. విద్యార్థి యువజన ప్రతిపక్షాల మద్దతు తో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచిన పోరాటం అని ఆ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ పరిశోధక విద్యార్థులు చింత ఆంజనేయులు, బోస్కా నాగరాజ్ ,సూర్య కిరణ్, విద్యార్థి నాయకులు రమేష్ చంద్ర, అనిల్, కుమార్, లు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జీవితం సమాజసేవకే అంకితం

**- అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**
**- ఘనంగా ఎమ్మెల్యే రాందాస్ జన్మదిన వేడుకలు**

**భద్రాద్రి కొత్తగూడెం :**
ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జీవితం సమాజ సేవకే అంకితం అని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. కొత్తగూడెం ముద్దుబిడ్డ, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినం సందర్భంగా శనివారం ఆయనను ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలోని బృందం గజమాలతోనూ రాజతలపాగాతోను శాలువాలతోనూ ఘనంగా సత్కరించి అభినందించారు. కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మద్దెల శివకుమార్ మాట్లాడుతూ మాలోత్ రాందాస్ నాయక్ ప్రజల మనిషి అని ఆయన అందరితో కలిసిమెలిసి ఉంటూ సేవే లక్ష్యంగా పనిచేస్తున్నాడని కొనియాడారు. సామాజిక సేవ నమ్మకత్వం ప్రజల అభిమానుడిగా అంచలంచలుగా ఎదిగిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భవిష్యత్తులో మరిన్ని పదవులను అలంకరించాలని పేర్కొన్నారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో సన్మాన గ్రహీత ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్యక్రమ రూపశిల్పి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ కృష్ణ, రాష్ట్ర మైనార్టీ నాయకులు సల్మాన్ ఖాన్ తోత, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్, కార్యదర్శి రాజేశ్వరరావు, సాయికుమార్ పాల్గొన్నారు.



# టీమిండియా వరుస ఓటములపై బీసీసీఐ సమీక్ష..



టీమిండియా వరుస ఓటములపై సమీక్ష నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సిద్ధమైనట్లు తెలుస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లతో అత్యవసర సమావేశం నిర్వహించి వరుస పరాజయాలకు వివరణ కోరాలనే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. భారత జట్టు పేలవ ప్రదర్శనపై బీసీసీఐ అధికారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది.జింబాబ్వేతో జరుగుతున్న టీ20 సిరీస్ ముగిసిన వెంటనే ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ 6 టీ20లు, రెండు వన్డేల్లో ఓటమిపాలైంది. ఈ ఓటముల వెనుక గల కారణాలను బీసీసీఐ ఆరా తీయనుంది.ఈ సమావేశానికి టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, తాత్కలిక కోచ్ వీవీఎస్ లక్ష్మణ్, సెలెక్టర్లు, బీసీసీఐ అధికారులు హాజరు కానున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని.. విదేశాల్లో భారత జట్టు ప్రదర్శన మెరుగయ్యేందుకు చేపట్టాల్సిన మార్పులు, ఆటగాళ్ల ఎంపిక, వ్యూహాలపై వివరంగా చర్చించనున్నారు. ఈ సమావేశంలో తక్షణ నిర్ణయాలేవి తీసుకోనప్పటికీ గంభీర్, శ్రేయ్యర్ ఇద్దరికి ఒక వార్నింగ్ ఇచ్చే అవకాశం ఉంది. గంభీర్‌కు 2027 వరకు ఒప్పందం ఉన్నందున అతని పదవికి వచ్చే ముప్పు ఏం లేనప్పటికీ, వన్డే, టీ20 క్రికెట్‌లో జట్టు ఘోర ప్రదర్శన ఒత్తిడిని పెంచుతోంది. టెస్ట్‌ల్లో భారత ప్రదర్శన మరీ నాసిరకంగా తయారైంది. పరిస్థితులు ఇలానే కొనసాగితే 2027 వన్డే ప్రపంచకప్‌లో కూడా భారత్ పేలవ ప్రదర్శన కనబర్చే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దాంతోనే గంభీర్‌తో అత్యవసర సమావేశానికి బీసీసీఐ సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొత్త టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వైఖరిపై కూడా ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. కాకపోతే అతనికి మరికొన్ని సిరీస్‌ల వరకు అవకాశం ఇవ్వవచ్చు. 2026 ఆసియా గేమ్స్‌లో భారత్ గోల్డ్ మెడల్ సాధిస్తే అతనిపై ఉన్న ఒత్తిడి తగ్గనుంది.

# శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్

## • రిషభ్ పంత్ రీఎంట్రీ అవకాశం!

జింబాబ్వే పర్యటన అనంతరం భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆగస్ట్ 15 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. గతేడాది నవంబర్‌లో సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా 0–2తో క్లీన్ స్వీప్ అయ్యింది. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్ట్‌ల్లో టీమిండియా పేలవ ప్రదర్శన కనబరుస్తోంది.ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉన్న టీమిండియా ఫైనల్ చేరాలంటే తమ తదుపరి 9 టెస్ట్‌ల్లో ఏడు గెలవాలి. శ్రీలంకతో రెండు, న్యూజిలాండ్‌తో రెండు, ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై టీమిండియా ఐదు టెస్ట్‌లు ఆడాల్సి ఉంది.శ్రీలంకపై విజయం సాధిస్తేనే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ఇంకా జట్టును ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్ అనంతరం అఫ్గానిస్థాన్‌తో టీమిండియా ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడింది. కానీ ఇది డబ్ల్యూటీసీలో భాగం కాదు. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా శ్రీలంక పర్యటనతో రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబేలు ఉద్వాసనకు గురవ్వనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఇబ్బంది పడుతుండటం సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. సరైన టీమ్ కాంబినేషన్‌కు ఈ ఇద్దరూ కీలకం. ఒకవేళ నితీష్ రెడ్డి ఈ సిరీస్‌కు దూరమైతే టీమిండియా స్పెషలిస్ట్ బ్యాటర్‌ను తీసుకునే అవకాశం ఉంది. రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుంది. సుందర్ దూరమైతే హర్ష్ దూబేకు చోటు దక్కుతుంది. జడేజా, మానవ్ సుతార్‌తో పాటు హర్ష్ దూబే స్పిన్ బాధ్యతలు పంచుకుంటారు.



ఆఫ్ స్పిన్నర్ కావాలనుకుంటే 33 ఏళ్ల సరాన్ష్ జైన్‌కు అవకాశం దక్కుతుంది. ఇటీవల శ్రీలంక–ఏతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్–ఏ తరఫున సరాన్ష్ జైన్ ఆడాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన సరాన్ష్ జైన్‌కు ఇప్పటి వరకు టీమిండియా పిలుపు దక్కలేదు.నెంబర్ 3 బ్యాటర్‌గా సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకోనుండగా.. దేవదత్ పడిక్కల్ అతనికి బ్యాకప్‌గా అవకాశం అందుకోనున్నాడు. మహమ్మద్ సిరాజ్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. ప్రసిధ్ కృష్ణను జట్టులో కొనసాగించనున్నారు. ఈ ఇద్దరూ బుమ్రాతో కలిసి పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌లు ఓపెనర్లుగా ఎంపికవ్వనుండగా.. రిషభ్ పంత్ తిరిగి రానున్నాడు. ధ్రువ్ జురెల్‌ను అతనికి బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఎంపిక చేయనున్నారు. ఈ జట్టును అధికారికంగా భారత సెలెక్షన్ కమిటీ మరో 24 గంటల్లోపు ఎప్పుడైనా ప్రకటించే అవకాశం ఉంది.



# జింబాబ్వే గడ్డపై టీమిండియా జోరు

## • భారత్ చేతిలో జింబాబ్వేను చిత్తు
## • 90 పరుగుల తేడాతో ఘన విజయం
## • 2-0తో టీ20 సిరీస్ భారత్ కైవసం
## • ఇషాన్, తిలక్ విధ్వంసకర ఇన్నింగ్స్

జింబాబ్వేతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ 90 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2–0తో కైవసం చేసుకుంది. 220 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌటైంది. బ్రియాన్ బెన్నెట్ 32, మారుమని 24, ర్యాన్ బర్ల్ 20, బ్రాడ్ ఎవాన్స్ 19 రన్స్ చేశారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ 3, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్ చెరో 2 వికెట్లు తీశారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబె, తిలక్ వర్మ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 220 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 81), తిలక్ వర్మ(29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 60 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. వైభవ్ సూర్యవంశీ(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) మెరుపులు మెరిపించగా.. శ్రేయస్ అయ్యర్(20 బంతుల్లో 4 ఫోర్లతో 25) పర్వాలేదనిపించాడు.

జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ, రిచర్డ్ నగర్వ, బ్రాడ్ ఇవాన్స్, న్యూమాన్ న్యాముri, బ్రియాన్ బెన్నెట్ తలో వికెట్ తీసారు. అనంతరం జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది. బ్రియాన్ బెన్నెట్(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 32), ర్యాన్ బర్ల్(18 బంతుల్లో 2 ఫోర్లతో 20), మరుమని(19 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ(3/17) మూడు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్(2/30), ప్రిన్స్ యాదవ్(2/10) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబే, తిలక్ వర్మ తలో వికెట్ తీసారు.

ముందుగా బౌలింగ్‌లో తేలిపోయిన జింబాబ్వే ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ చేతులెత్తేసింది. భారత అరంగేట్ర పేసర్ యశ్ ఠాకూర్, ప్రిన్స్ యాదవ్ నిప్పులు చెరగడంతో కనీస పోటీ ఇవ్వలేక పోయింది. చివరకు భారత పార్ట్ టైమ్ బౌలర్లు తిలక్ వర్మ, అభిషేక్ శర్మలను ఆడలేక వికెట్లు పారేసుకుంది. భారీ స్కోర్‌ను ఛేదించాలనే ఒత్తిడో ఏమో కానీ.. జింబాబ్వే బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేయలేదు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం కావడం గమనార్హం. ఇరు జట్ల మధ్య ఆఖరి టీ20 ఆదివారం హరారే వేదికగా జరగనుంది.



# కోల్‌కతాకు బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్..


ఇండియన్ ఫుట్‌బాల్ లవర్స్ కి బిగ్ సర్ ప్రైజ్ లభించబోతోంది. ఫైవ్–టైమ్ ఫిఫా వరల్డ్ కప్ ఛాంపియన్ బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్ ఇండియాలో ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడేలా బ్రెజిలియన్ ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్ అడ్వాన్స్డ్ టాక్స్ జరుపుతోంది. తాజా రిపోర్ట్ ప్రకారం, 2026 ఫిఫా వరల్డ్ కప్ టైమ్‌లో కోల్‌కతా ఫ్యాన్స్ ప్రదర్శించిన మైండ్ బ్లోయింగ్ లవ్ చూసి బ్రెజిల్ ఆఫీషియల్స్ షాక్ అయ్యారు. ఈ మ్యాజిక్ కు ఫిదా వాళ్లు అక్టోబర్ మంత్ బిగినింగ్ లో ఉండే ఫిఫా "సూపర్ ఇంటర్నేషనల్ విండో" లో కోల్‌కతా వేదికగా ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడించడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రెజెంట్ ఆపోనెంట్ టీమ్ ను ఫైనలైజ్ చేయాల్సి ఉంది. బ్రెజిల్ ఆల్రెడీ ఆస్ట్రేలియాలో సెప్టెంబర్ 25న టౌన్స్‌విల్లె, సెప్టెంబర్ 29న బ్రిస్బేన్ వేదికలుగా ఆస్ట్రేలియా టీమ్‌తో రెండు మ్యాచులు ఆడటానికి కన్ఫర్మ్ చేసుకుంది. ఈ ఆస్ట్రేలియా టూర్ తర్వాత థర్డ్ లెగ్ లో భాగంగా బ్రెజిల్ కోల్‌కతా కు రానుంది. బంగ్లాదేశ్, సింగపూర్, ఖతార్ లాంటి కంట్రీస్ కూడా బ్రెజిల్ మ్యాచ్ హోస్ట్ చేయడానికి ట్రై చేసినప్పటికీ, ఇండియన్ ఆర్గనైజర్లతో జరిపిన డిస్కషన్స్ పాజిటివ్ గా ముందుకు సాగాయి. న్యూ సూపర్ ఫిఫా విండో ఫార్మాట్ లో పొడిగించిన 16 రోజుల పీరియడ్ లో నేషనల్ టీమ్స్ ఫోర్ మ్యాచులు ఆడుకునే ఛాన్స్ ఉంది.



ఒకవేళ ఈ మ్యాచ్ కన్ఫర్మ్ అయితే కోల్‌కతా ఫుట్‌బాల్ హిస్టరీలో మరో గోల్డెన్ పేజీ యాడ్ అవ్వనుంది. 1977 సెప్టెంబర్ లో బ్రెజిల్ ఫుట్‌బాల్ లెజెండ్ పీలే, న్యూయార్క్ కాస్మోస్ టీమ్ తరఫున వచ్చి ఈడెన్ గార్డెన్స్ లో మోహన్ బగాన్ తో మ్యాచ్ ఆడి సంచలనం సృష్టించాడు. ఆ చారిత్రాత్మక మూమెంట్ తర్వాత మళ్లీ బ్రెజిల్ నేషనల్ టీమ్ ఇండియన్ సాయిల్ పై అడుగుపెట్టడం బిగ్గెస్ట్ ఈవెంట్ గా మారనుంది. ఇండియా ఫుట్‌బాల్ క్యాపిటల్ గా పాపులర్ అయిన కోల్‌కతాలో వరల్డ్ కప్ టైమ్ లో విపరీతమైన బ్రెజిల్ క్రేజ్ కనిపించింది. నార్త్ కోల్‌కతా వీధుల్లో నేమార్, వినిసియస్ జూనియర్ పెద్ద కటౌట్లు, వాల్ పెయింటింగ్స్ తో సిటీ అంతా బ్రెజిల్ యెల్లో, గ్రీన్ కలర్లలో మారిపోయింది. ఈ లవ్ కి ఫిదా అయ్యే బ్రెజిల్ టీమ్ కోల్‌కతా రావడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది.

# కామన్వెల్త్ గేమ్స్‌పై సైనా నెహ్వాల్ అసంతృప్తి

కామన్వెల్త్ గేమ్స్ నుంచి బ్యాడ్మింటన్ క్రీడను తొలగించడంపై భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత సైనా నెహ్వాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో పి.వి. సింధు మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూనే, భారత బ్యాడ్మింటిన్ భవిష్యత్తు కోసం మరింత మంది యువ ఆటగాళ్లు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. 'న్యూస్18 రైజింగ్ భారత్ ఇండియా సమ్మిట్ (సౌత్ ఎడిషన్)' వేదికగా సైనా నెహ్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కామన్వెల్త్ క్రీడల నుంచి ప్రధాన ఆటలను తీసివేయడంపై సైనా మాట్లాడుతూ: "బ్యాడ్మింటన్, హాకీ, షూటింగ్ వంటి క్రీడల్లో కామన్వెల్త్ గేమ్స్‌లో మనం ఎన్నో స్వర్ణ పతకాలు సాధించాం. ఈసారి ఆ క్రీడలు అక్కడ లేకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. 2006 నుండి 2022 వరకు జరిగిన ప్రతి కామన్వెల్త్ క్రీడల్లోనూ మేము పాల్గొన్నాం. ప్రస్తుతం ఆయా ఆటల ప్లేయర్లు ఎలా భావిస్తున్నారో ఊహించుకుంటే బాధగా ఉంది. 2030లో భారత్ మళ్లీ కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోతోంది. అప్పుడు ఈ ఈవెంట్లు మళ్లీ వస్తాయని నమ్ముతున్నాను. కానీ, అంతటి పెద్ద క్రీడలను ఇప్పుడు ఎలా తొలగిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా నిరాశపరిచే అంశం." అని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం వల్ల



యువ అథ్లెట్లు మానసికంగా కుంగిపోకూడదని సైనా సూచించారు. "ఆటగాళ్లు ఎప్పుడూ ఆగిపోరు. వారు నిరంతరం శ్రమిస్తూ, రాబోయే టోర్నమెంట్లపై దృష్టి పెట్టాలి. అయితే, యువ క్రీడాకారులకు ఇది చాలా కష్టమైన సమయం. ఒక పెద్ద అంతర్జాతీయ టోర్నమెంట్ చేతిజారిపోయిందని వారు భావిస్తారు. ఉదాహరణకు ఉన్నతికి ఈసారి అవకాశం వచ్చి ఉండేది. అంతర్జాతీయ అనుభవాన్ని గడించడానికి ఇదొక మంచి టోర్నమెంట్, కానీ ఆమె ఆ అవకాశాన్ని కోల్పోతోంది. రాబోయే ఆసియా గేమ్స్‌లో ఆమె ఎలా రాణిస్తుందో చూడాలి." అని పేర్కొన్నారు.ఇటీవల జపాన్‌లో అద్భుత ప్రదర్శనతో తిరిగి పాత ఫామ్‌ను అందుకున్న రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుపై సైనా ప్రశంసలు కురిపించారు. "గత వారం సింధు ఆడిన తీరు అద్భుతం! చాలా కాలం తర్వాత ఆమె ఎటాకింగ్ గేమ్, కోర్టులో వేగవంతమైన మూవ్‌మెంట్స్‌ను చూశాను. దిగ్గజ క్రీడాకారులను ఎప్పటికీ తక్కువ అంచనా వేయలేం. వారికి ఎంతో అనుభవం ఉంటుంది, తమ భావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవాలో బాగా తెలుసు. 2019, 2020 నాటి ప్రదర్శనను మళ్లీ పునరావృతం చేస్తున్నందుకు ఉపశమనం కంటే కూడా ఆమె ఎంతో సంతోషంగా ఉండి ఉంటుంది.

# వివాదంలో విక్రమ్ తనయుడు..


## ధ్రువ్‌పై నిర్మాతల మండలిలో ఫిర్యాదు!



ప్రముఖ కోలీవుడ్ నటుడు చియాన్ విక్రమ్ కుమారుడు, యువ హీరో ధ్రువ్ విక్రమ్ ఓ వివాదంలో చిక్కుకున్నారు. వృత్తిపరమైన నిబద్ధతను ఉల్లంఘించారంటూ నీలాద్రి ప్రొడక్షన్స్, పెన్ స్టూడియోస్ సంస్థలు ఆయనపై తమిళ ఫిలిం ఛాంబర్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశాయి. ఒప్పందం ప్రకారం తమ సినిమాను పూర్తి చేయకుండా మరో ప్రాజెక్టును ప్రారంభించి తమను ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారని నిర్మాతలు ఆరోపించారు.వివరాల్లోకి వెళితే.. ధ్రువ్ విక్రమ్ తన నాలుగో చిత్రంగా (చణం4) రమేశ్ వర్మ దర్శకత్వంలో నటించేందుకు అంగీకరించారు. ఈ సినిమా కోసం నిర్మాతల నుంచి ఆయన రూ. 1 కోటి అడ్వాన్స్ కూడా తీసుకున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా మొదలయ్యాయి. ఒప్పందం ప్రకారం ఈ సినిమా పూర్తయి విడుదలైన తర్వాతే ధ్రువ్ మరో సినిమా చేయాల్సి ఉంది. అయితే, ఈ ఒప్పందాన్ని పక్కనపెట్టి ధ్రువ్ విక్రమ్, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో కరణ్ దర్శకత్వంలో తన ఐదో చిత్రాన్ని ఇటీవలే ప్రారంభించారు.దీనివల్ల తమ ప్రాజెక్ట్ ఆలస్యమై, పెట్టిన పెట్టుబడిపై వడ్డీ భారం పెరిగి తీవ్రంగా నష్టపోతామని నిర్మాతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమతో సంప్రదించకుండానే ధ్రువ్ మరో ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ధ్రువ్ విక్రమ్ కెరీర్‌లో ఇలా ప్రాజెక్టులు మధ్యలో ఆగిపోవడం లేదా వివాదాస్పదం కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఏఆర్ మురుగదాస్, మణిరత్నం వంటి దిగ్గజ దర్శకులతో ప్రకటించిన సినిమాలు కూడా వివిధ కారణాల వల్ల కార్యరూపం దాల్చలేదు. నటుడిగా మంచి ప్రతిభ ఉన్నప్పటికీ, ఇలా తరచూ ప్రాజెక్టుల విషయంలో వివాదాలు రావడం ఆయన కెరీర్ స్థిరత్వంపై ప్రభావం చూపుతోందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు తమిళ ఫిలిం ఛాంబర్ ఇరువర్గాల మధ్య మధ్యవర్తిత్వం వహించనుంది. ఇప్పటికే మైత్రీ మూవీస్‌తో భారీ బడ్జెట్ సినిమా మొదలుకావడంతో ఈ సమస్యను త్వరగా పరిష్కరించుకోవాల్సిన ఒత్తిడి ధ్రువ్‌పై పెరుగుతోంది. కోలీవుడ్, టాలీవుడ్‌లో తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలంటే పెండింగ్ కమిట్‌మెంట్లను పూర్తి చేయడం ఆయనకు అత్యవసరమని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఆదర్శ కుటుంబం లో నారా రోహిత్..

## ఆసక్తి రేపుతున్న ఫస్ట్ లుక్ పోస్టర్




విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంపై ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో డైనమిక్ యాక్టర్ నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధికారికంగా ప్రకటించింది. నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఆయనకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.హారిక అండ్ హాసిని క్రియేషన్స్ తమ అధికారిక 'ఎక్స్' ఖాతాలో.. "డైనమిక్ నారా రోహిత్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. చాూఖ47 ప్రాజెక్టులోకి మీకు స్వాగతం పలుకుతున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నాం" అని పోస్ట్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో నారా రోహిత్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌ను బట్టి చూస్తే, ఆయన ఈ చిత్రంలో ఒక పోలీస్ అధికారి పాత్రను పోషిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రానికి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 – ాూఖ 47' అనే వినూత్నమైన టైటిల్‌ను గత ఏడాది డిసెంబర్‌లో ఖరారు చేశారు. అప్పట్లో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో వెంకటేశ్ రోడ్డు మధ్యలో చిరునవ్వుతో నిలబడి ఉన్న లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. వెంకటేశ్ ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోగా ఇప్పుడు తన ఫేవరెట్ దర్శకుల్లో ఒకరైన త్రివిక్రమ్‌తో జత కట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది.నిజానికి త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా నటిస్తున్న పూర్తిస్థాయి చిత్రం ఇదే మొదటిది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా రాకపోయినా వెంకటేశ్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రానికి త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. ఆ సినిమా విజయంలో ఆయన సంభాషణలు కీలక పాత్ర పోషించాయి. ఇప్పుడు నేరుగా ఆయన దర్శకత్వంలోనే సినిమా వస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి.గత ఏడాది ఆగస్టులో ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరగ్గా, ఈ బుధవారం నుంచి అధికారికంగా షూటింగ్ ప్రారంభం కానుంది. చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. నారా రోహిత్ చేరికతో సినిమా తారాగణం మరింత బలంగా మారింది.

# మంచి పాత్రల కోసమే వేచి చూస్తున్నా..


## పెళ్లికి కూడా తొందరలేదు: నిధి అగర్వాల్



సినిమా అవకాశాల కోసం తాను ఎప్పుడూ తొందరపడనని... జీవితంలో సినిమాలైనా, పెళ్లయినా దేనికీ హడావుడి పడేది లేదని నటి నిధి అగర్వాల్ స్పష్టం చేసింది. మంచి కథలు, అర్థవంతమైన పాత్రల కోసమే తాను వేచి చూస్తున్నానని తెలిపింది. 'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' చిత్రాల తర్వాత తమిళంలో మళ్లీ నటించకపోవడానికి సరైన ప్రాజెక్ట్ రాకపోవడమే కారణమని చెప్పింది. నటనకు ప్రాధాన్యం ఉండే పాత్రలు చేయడానికి తమిళ చిత్రసీమ సరైన వేదిక అని వ్యాఖ్యానించింది.పవన్ కల్యాణ్‌తో 'హరి హర వీరమల్లు', ప్రభాస్‌తో 'ది రాజా సాబ్' వంటి భారీ చిత్రాల్లో నటించడాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు నిధి తెలిపింది. ప్రస్తుతం తెలుగు, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్లే తమిళ సినిమాలకు కాస్త దూరమయ్యానని పేర్కొంది. వృత్తిపరంగా తాను ఎంతో కష్టపడతానని, అయితే మిగతా విషయాల్లో చాలా సోమరినని సరదాగా వ్యాఖ్యానించింది. అలాగే తనది చాలా సున్నితమైన మనస్తత్వమని, అందుకే భావోద్వేగాలను బయటకు చూపించనని తెలిపింది.

ప్రస్తుతం మరో రెండు కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వాటి వివరాలు వెల్లడిస్తానని నిధి చెప్పింది. ఇకపోతే ఆమె త్వరలోనే 'మిరాయ్' పార్ట్-2 తో పాటు హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్' చిత్రాల ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# క్లిక్ అయితే సెకెండ్ ఇన్నింగ్స్ నెక్స్ట్ లెవల్!



నటసింహ బాలకృష్ణ చిత్రాలలో ప్రతి పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా ఆయన సినిమాల్లో విలన్ పాత్రలు ..బలమైన నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తాయి. తాజాగా తెలుగు నటి ఐశ్వర్య రాజేష్ బాలయ్య సినిమాలో ఓ నెగెటివ్ రోల్‌లో కనిపించనుందని వార్తలొస్తున్నాయి. ఇప్పటి వరకు తనదైన నటనతో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించిన ఐశ్వర్యా రాజేష్ ఇప్పుడు ఏకంగా నెగెటివ్ షేడ్స్ పాత్ర ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు కోరటాల శివ రాసిన నెగిటివ్ రోల్ కు ఐశ్వర్యకు పర్ఫెక్ట్ గా సూటువుతుందని అంటున్నారు. మరి ఇందులో నిజాలు తేలాల్సి ఉంది. సాధారణ నటిగా కెరీర్ ప్రారంభించి సహజ సిద్ధమైన నటనతో నటిగా ఎదిగిన ఐశ్వర్య రాజేష్‌కు ఈ అవకాశం నిజమే అయితే పెద్ద సవాల్ అనే చెప్పాలి. సాధారణంగా హీరోయిన్లు కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఇలాంటి ప్రయోగాలు చేయడానికి భయపడుతుంటారు. కానీ కథాబలం ఉంటే ఏ పాత్రనైనా చేయడానికి తాను సిద్ధమని ఐశ్వర్య నిరూపిం చుకుంటున్నారు. బాలయ్య లాంటి మాస్ హీరో సినిమాలో నెగెటివ్ రోల్ చేయడం అంటే సాధారణ విషయం కాదు. అది కూడా సినిమాలో కీలకమైన మలుపు తిప్పే పాత్ర అయితే నటనకు పూర్తి స్థాయిలో ఆస్కారం ఉంటుంది? ఐశ్వర్య రాజేష్ కెరీర్ నెక్స్ట్ లెవల్‌కు వెళ్లడం ఖాయం. ఇప్పటి వరకూ ఐశ్వర్యా రాజేష్ పోషించిన గృహిణి ... ఇంటెన్సివ్ లీడ్ రోల్స్ కంటే ఈ పాత్ర ఆమెలోని విభిన్న నటనను బయటకు తీసుకువస్తుంది. టాలీవుడ్‌లో పవర్‌ఫుల్ విలన్ పాత్రలు చేయడానికి నటీమణులు దొరకని ఈ రోజుల్లో ఐశ్వర్య లాంటి టాలెంటెడ్ ఆర్టిస్ట్ ఇలాంటి బాధ్యతను తీసుకోవడం నిజంగా సాహసోపేతమైన నిర్ణయమే.ఈ పాత్ర ద్వారా ఐశ్వర్య టాలీవుడ్ లో మాత్రమే కాకుండా ఇతర భాషల్లోనూ విలక్షణమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా మారే అవకాశం ఉంది. తెలుగు తెరపై పవర్ ఫుల్ విలనిజం పండించడానికి ఎంతోమంది సీనియర్ నటీమణులు ప్రయత్నించినా? సరికొత్త తరహా అప్రోచ్‌తో ఐశ్వర్య దీనికి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని చెప్పొచ్చు. ఒక స్టార్ హీరో సినిమాలో నెగెటివ్ షేడ్స్‌తో కనిపించడం ఆమె కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందనడంలో సందేహం లేదు. అభిమానులు కూడా ఐశ్వర్య రాజేష్‌ను ఒక సరికొత్త కోణంలో చూడటానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నటిగా తన పరిధులను విస్తరించుకోవడానికి ఆమె తీసుకున్న ఈ నిర్ణయం టాలీవుడ్‌లో ఇతర నటీమణులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుంది. -సంక్రాంతికి వస్తున్నాం- సినిమాతో ఐశ్వర్య రాజేష్ లో అసలైన బయట పడింది. ఆమెలో ట్యాలెంట్ ని పక్కాగా వినియోగించుకున్న దర్శకుల్లో అనీల్ రావిపూడి హైలైట్ అయ్యాడు. అప్పటి వరకూ ఐశ్వర్య పోషించని పాత్రలు ఒక ఎత్తైతే? సంక్రాంతి సినిమాలో అమ్మడు పోషించిన పాత్ర మరో ఎత్తులా నిలిచింది. ఆ పాత్రతో ప్రత్యేకమైన గుర్తింపు ఇండస్ట్రీలో దక్కిన సంగతి తెలిసిందే.

# రెండో రోజే 50 శాతం పడిపోయిన జన నాయగన్ కలెక్షన్లు





తమిళనాడు సీఎం విజయ్ నటించిన చివరి సినిమా 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద తొలి రోజు భారీ ఓపెనింగ్ సాధించినప్పటికీ.. రెండో రోజే వసూళ్లు గణనీయంగా తగ్గాయి. సాక్‌నిల్క్ అంచనాల ప్రకారం.. తొలి రోజు ఈ చిత్రం రూ.42.70 కోట్ల నెట్ వసూలు చేసింది. రెండో రోజు రూ.21.15 కోట్ల నెట్ మాత్రమే రాబట్టింది. అంటే కలెక్షన్లు 50.5 శాతం తగ్గినట్లు అంచనా. దీంతో రెండు రోజుల్లో దేశీయ నెట్ కలెక్షన్లు రూ.63.85 కోట్లకు చేరాయి.

ప్రపంచవ్యాప్తంగా సినిమా రెండు రోజుల్లో రూ.112.5 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇందులో భారత్ నుంచి రూ.75 కోట్ల గ్రాస్, విదేశాల నుంచి రూ.37.5 కోట్ల గ్రాస్ వచ్చినట్లు సమాచారం. రెండో రోజు ఓవర్సీస్‌లో రూ.10 కోట్ల గ్రాస్ వసూళ్లు నమోదయ్యాయి.

ఈ చిత్రానికి తమిళ వెర్షనే ప్రధాన బలం. రెండో రోజు తమిళంలో రూ.17.95 కోట్ల నెట్ రాగా, హిందీలో రూ.1.85 కోట్లు, తెలుగులో రూ.1.35 కోట్లు వచ్చాయి. తమిళనాడులోనే అత్యధికంగా రూ.15 కోట్ల గ్రాస్ వసూలు కాగా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ, కేరళ నుంచి కూడా మంచి వసూళ్లు నమోదయ్యాయి.అయితే ప్రేక్షకులు, విమర్శకుల నుంచి సినిమాకు మిశ్రమ స్పందన వస్తోంది. అయినప్పటికీ విజయ్‌కున్న స్టార్‌డమ్‌తో తొలి వారాంతంలో వసూళ్లు మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే రెండో రోజే కలెక్షన్లు సగానికి పైగా పడిపోవడం మాత్రం చర్చనీయాంశంగా మారింది.

# నాన్న ఆపరేషన్ సక్సెస్ : బ్రహ్మాణి



సినిమా షూటింగ్ సమయంలో యాక్షన్ సన్నివేశం చిత్రీకరిస్తుండగా గాయపడిన ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మోకాలి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. గాయం తీవ్రత దృష్ట్యా ప్రత్యేక వైద్యుల బృందం ఆపరేషన్ నిర్వహించగా, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉంది. శస్త్రచికిత్స అనంతరం ఆయనను నెల రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు.ఈ క్రమంలో బాలకృష్ణ కుమార్తె, మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి సోషల్ మీడియా ద్వారా ఆయన ఆరోగ్యానికి సంబంధించి అధికారిక సమాచారాన్ని పంచుకున్నారు. నాన్నకు ఆపరేషన్ సక్సెస్ ఫుల్‌గా ముగిసిందని, ఆయన వేగంగా కోలుకుంటూ పాత ఉత్సాహాన్ని తిరిగి పొందుతున్నారని ఆమె వెల్లడించారు. త్వరలోనే ఆయన మళ్లీ ప్రజాక్షేత్రంలోకి, పనుల్లోకి వస్తారని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో తమ కుటుంబం కోసం ప్రార్థించి మద్దతుగా నిలిచిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రస్తుతం ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్న బాలయ్య మరో మూడు నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశముంది. అనంతరం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుని పూర్తిగా కోలుకున్న తర్వాత తిరిగి సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నారు. కాగా, ఈ హఠాత్ పరిణామంతో ఆయన నటిస్తున్న »NBK 111‘ సినిమా చిత్రీకరణకు తాత్కాలికంగా విరామం పడింది. బాలయ్య కోలుకున్న వెంటనే తదుపరి షెడ్యూల్‌ను ప్రారంభించేందుకు చిత్రబృందం సన్నాహకాలు చేస్తోంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com